ప్రజాశక్తి
శుక్రవారం 9 జూన్ 2023
8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ఎక్కడి చెత్త అక్కడే

- మురికి కూపాలుగా ప్రధాన కాల్వలు
- ప్లాస్టిక్ డంపింగ్ యార్డులుగా మారుతున్న వైనం
- నగరం గుండా ప్రయాణిస్తున్న బందరు, ఏలూరు, రైవస్ కెనాల్స్
- వేస్టును తొలగించడంలో అధికారుల నిర్లక్ష్యం



ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

విజయవాడ నగరంలో ప్రయాణించే ప్రధాన కాల్వల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. కృష్ణా డెల్టా సాగునీటి నిమిత్తం ఏర్పాటు చేసిన ఈ కెనాల్స్ మురుగు కంపు కొడుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యంగా నేడు ప్లాస్టిక్ డంప్ కేంద్రాలుగా మారిపోయాయి. మూడు ప్రధాన నీటిపారుదల కాలువలు ఇప్పుడు టన్నుల కొద్దీ చెత్తతో నిండి పోయాయి. కాలుష్య ప్రమాదం పొంచి ఉండటంతో నగర వాసులు ఆందోళనలకు గురవుతున్నారు. అయితే కాల్వల కాలుష్యం కారణంగా ఏర్పడే పర్యావరణ సమస్యలపై ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపిపిసిబి) ఇది వరకే విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌తో పాటు జిల్లా అధికారులను హెచ్చరించింది. ఇప్పటికే విజయవాడ నగరంలో గాలి, శబ్ద కాలుష్యం బాగా పెరిగిందని, ఈ నేపథ్యంలో సామూహిక క్లీనింగ్ డ్రైవ్‌లను నిర్వహించి ఎప్పటికప్పుడు వీటిని పరిశుభ్రంగా ఉంచుతూ కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించింది. కానీ అధికారుల నుంచి ఎలాంటి స్పందన ఉండటం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. విజయవాడ నగరానికి మూడు కాల్వలు ప్రత్యేక ఆకర్షణ అని చెప్పొచ్చు. ఆంధ్రప్రదేశ్ వెనిస్ నగరంగా పిలువబడే విజయవాడ నగరం భౌగోళికంగా ఏలూరు కాలువ, బందర్ కాలువ, రైవ్స్ కాలువల మధ్య ఉంది. రాకపోకలను సులభతరం చేసేందుకు ఈ కాలువలపై దాదాపు 20 వంతెనలు నిర్మించారు.

వర్షా కాలంలో నీటి ప్రవాహంతో ఆహ్లాదకర వాతావరణం అందించే కాలువలు వేసవిలో డంప్ సైట్‌లుగా మారుతున్నాయి. దీనికి తోడు నీటిపారుదల అధికారులు నీటిని విడుదల చేయక పోతుండటంతో ఎక్కడి చెత్త అక్కడ పేరొకొని పోతోంది. గతేడాది వేసవిలో ఏలూరు లాకుల వద్ద సుమారు 45 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించినట్లు విఎంసి అధికారులు చెబుతున్నా ఈ ఏడాది మాత్రం అలాంటి చర్యలు చేపట్టలేదని పలువురు ఆక్షేపిస్తున్నారు. కృష్ణా డెల్టా ప్రాంతానికి ఇవి ప్రధాన నీటి వనరులు. బ్రిటీష్ కాలంలో వీటిని తవ్వించారు. 57.70కిమీల మేర రైవస్ కాలువ ప్రయాణిస్తుంది. దాదాపు 1.75వేల ఎకరాలకు నీటిని అందించే విధంగా నాడు దీనిని డిజైన్ చేశారు. సాగు, తాగు నీటిని సరఫరా చేస్తాయి. గుడివాడ, మచిలీపట్నం, కైకలూరు, ఏలూరు ప్రాంతాలకు నీటని అందిస్తాయి. ఏలూరు కాలువ రైల్వేస్టేషన్ జంక్షన్, (మిగతా 6లో)

సిఎం పర్యటన మళ్లీ వాయిదా

టిడ్కో గృహాల లబ్ధిదారుల్లో నిరాశ

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గుడివాడ పర్యటన మళ్లీ రద్దయ్యింది. దీంతో లబ్ధిదారులకు టిడ్కో గృహాల పంపిణీ మరోసారి వాయిదా పడింది. సొంతింటి కల నెరవేరుతుందని సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న లబ్ధిదారుల ఆశలపై నీళ్ళు చల్లినట్లయ్యింది. గుడివాడ మండలం మల్లాయిపాలెం వద్ద నిర్మించిన 8912 టిడ్కో గృహాలను శుక్రవారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని జిల్లా అధికారులు ప్రకటించారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి గుడివాడ పర్యటన రద్దయినట్లు గురువారం సాయత్రం జిల్లా అధికారులు ప్రకటించారు.

జిల్లా కేంద్రం మచిలీపట్నం నగరపాలక సంస్థ, గుడివాడు, ఉయ్యూరు మున్సిపాల్టీల్లోని పట్టణ పేదలకు టిడ్కో గృహాల నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తులు స్వీకరించారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేశారు. 2017లో టెండర్లు పిలిచి గృహ నిర్మాణాలను ప్రారంభించారు. మచిలీపట్నం, గుడివాడల్లో పూర్తయిన 13, 712 జి ప్లస్ త్రీ గృహ నిర్మాణాలు పూర్తయ్యాయి. ఈ గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేయడానికి 2021లోనూ, ఈ ఏడాది మే నెల 19వ తేదీన, జూన్ 9వ తేదీన ముఖ్యమంత్రి గుడివాడ వస్తారని ప్రచారం జరిగినా చివరి నిముషంలో పర్యటన వాయిదా పడుతూ వస్తోంది. దీంతో అద్దెల భారం తప్పుతుందని ఆశగా గృహాల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు మరోసారి నిరాశే ఎదురైంది.

విద్యుత్‌పై మాట తప్పిన సిఎం జగన్

విజయవాడ విద్యుత్ సౌధ, సిపిడిసిఎల్ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా

... వార్త మెయిన్ పేజీలో

సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి అజిత వేజెండ్ల

నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్

రవీందర్‌రెడ్డి మళ్లీ అరెస్టు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థిని అత్యాచారం కేసులో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్‌రెడ్డిని గురువారం పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించి వివరాలను టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం డిసిపి డాక్టర్ అజిత వేజెండ్ల విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా యటపాక మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన యువతి విజయవాడ అంబాపురంలోని ఫణి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో 2017 నుండి 2020 సంవత్సరం వరకు జిఎన్ఎం నర్సింగ్ కోర్సు చదివింది. ఆ సమయంలో కళాశాల ప్రిన్సిపల్ బసిరెడ్డి రవీందర్‌రెడ్డి ఆమె పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. చదువు పూర్తయినా సర్టిఫికెట్‌లు ఇవ్వకుండా భయపెట్టి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. మూడు సార్లు గర్భ నిరోధక మాత్రలతో గర్భస్రావం చేయించాడు. ఆ తరువాత అనారోగ్య సమస్యల వల్ల ఆమె స్వగ్రామానికి వెళ్లిపోయింది. ఈ నెల 5వ తేదీన ప్రిన్సిపల్ విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని మీడియాలో రావడంతో యువతి ఈ నెల 7వ తేదీన విజయవాడ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసింది. ఫిర్యాదుపై టూటౌన్ పోలీసులు విచారణ చేపట్టి వివిధ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. డిసిపిలు విశాల్ గున్ని, డాక్టర్ అజిత వేజెండ్ల పర్యవేక్షణలో పశ్చిమ ఎసిపి డాక్టర్ కె.హనుమంతరావు, టూటౌన్ ఇన్స్పెక్టర్ ఎ.సుబ్రహ్మణ్యం కేసును విచారించి నిందితుడు రవీందర్‌రెడ్డిని అరెస్టు చేశారు.

టికెట్ ఇవ్వకపోతే స్వతంత్రంగా పోటీ

టిడిపి అధిష్టానంపై ఎంపి కేశినేని మండిపాటు

ప్రజాశక్తి-విజయవాడ

రాబోయే ఎన్నికల్లో పార్టీ టికెట్ ఇవ్వకుంటే ప్రజల కోసం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి తన సత్తా ఏమిటో నిరూపిస్తానని టిడిపి విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) ప్రకటించారు. గురువారం తన కార్యాలయం వద్ద మీడియాతో ఎంపి కేశినేని మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి తరపున ఎంపి టికెట్ ఇవ్వకుంటే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి, గెలిచే సత్తా తనకుందన్నారు. పార్టీ అధినాయకత్వం తనకు ప్రాధాన్యత నివ్వకపోగా, తన పార్లమెంట్ పరిధిలోని ఆయా నియోజకవర్గాల పార్టీ ఇన్‌ఛార్జిలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తనను తీవ్ర అవమానాలకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే గత కార్పొరేషన్ ఎన్నికల సమయంలో తనను ఉద్దేశించి 'గొట్టంగాడు, వాణ్ని చెప్పుతీసుకొని కొట్టాలి' అని తన పార్టీలోని కొందరు నాయకులు తిట్టినా కానీ తాను ఏమి అనకుండా, మెదలకుండా ఉన్నానని గుర్తు చేశారు. నియోజకవర్గ స్థాయి ఇన్‌ఛార్జిలు మోనార్క్‌ల్లాగా వ్యవహరించడానికి అదేమన్నా రాజ్యాంగపరమైన పదవి కాదని, పార్టీ నడపడానికి ఇన్‌చార్జి అనే దానిని ఏర్పాటు చేసుకుందే తప్పా..మరొకటి కాదన్నారు. ప్రజాస్వామ్యంలో రాజులు, సామంతరాజులు అనే వారు ఉండరన్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులే రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటారన్నారు. అలా తన నియోజకవర్గంలో తనతో పాటు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే (మిగతా 6లో)

విద్యా కానుక పంపిణీకి చర్యలు

కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ: జిల్లాలో ప్రతి విద్యార్థికి జగనన్న విద్యా కానుక అందించేలా అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు సిఎస్ కె.ఎస్. జవహర్‌రెడ్డికి వివరించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్‌రెడ్డి ఆయన కార్యాలయం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు, విద్య, వైద్య, ఆరోగ్య శాఖాధికారులతో జగనన్న విద్యా కానుక, మనబడి నాడు-నేడు, డా.వైఎస్సార్ కంటి వెలుగు, అమ్మఒడి, స్పందన ధరఖాస్తుల పరిష్కారం, పిహెచ్‌సిల నిర్మాణ పనులు తదితర అంశాలపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లా నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు జిల్లాలోని 951 పాఠశాలకు సంబంధించిన (మిగతా 6లో)

ఆకాశంలో ఇటుక ధరలు

- సామాన్యులకు సొంతింటి ఇక్కట్లు
- ఆగిన కాలనీ ఇళ్లు

ప్రజాశక్తి - గన్నవరం : ఇటుక ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్యులు గృహనిర్మాణం చేపట్టాలంటే భయపడుతున్నారు. పేద, మధ్యతరగతి వారు మరింత భారంగా మారిందని వాపోతున్నారు. వెయ్యి ఇటుకలు రూ.8వేలకు చేరడంతో ఇళ్ల నిర్మాణం చేస్తున్న వారు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. మధ్యలో నిర్మాణం ఆగిపోవడంతో చాలామంది ఆందోళన చెందుతున్నారు. గతేడాది వెయ్యి ఇటుకలు రూ.5 వేలు ధర పలకగా ప్రస్తుతం రూ.10వేలకు చేరడంతో నిర్మాణ రంగంపై తీవ్ర ప్రభావం పడుతోంది. గన్నవరం మండలంలోని మాదల వారిగూడెం, సూరంపల్లి, కొండపావులూరు, గొల్లనపల్లి, ఉంగుటూరు మండలం తరిగొప్పల, మానికొండ, నందమూరు గ్రామాల్లో ఇటుక తయారీ బట్టీలు ఉన్నాయి. ఇటుకల తయారీకి మట్టి, ఊక, బూడిద ఉపయోగిస్తారు. కాల్చడానికి కట్టెలు, రాతి బొగ్గు వాడతారు. మెటిరీయల్ రేట్లు పెరగడంతో ఇటుక ఖర్చు రూ.5 అవుతుందని, రవాణా, కూలీ ఖర్చులు కలుపుకుని రూ.8కి రేటు పెంచాల్సి వస్తుందని వ్యాపారులు చెబుతున్నారు. ఖర్చులు పెరగడం వల్ల గిట్టుబాటు కావడం లేదంటున్నారు. వర్షాలు పడితే ఇటుకలు తయారు చేయడం సాధ్యం కాదని, అధికంగా కూలీ రేట్లు చెల్లించి తయారు చేయిస్తున్నట్లు బట్టీ నిర్వాహకులు తెలిపారు.

సామాన్యులకు సొంతింటి ఇక్కట్లు

సొంతిల్లు కట్టుకుందామని అనుకునే సామాన్యులకు మెటిరీయల్ రేట్లు పెరగడంతో ఇబ్బందులు పడుతున్నారు. గన్నవరం మండలంలోని 30 గ్రామాల్లో సగటున 2వేల ఇళ్ల నిర్మాణం సాగుతోంది. దీనికి తోడు అపార్టుమెంట్ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. అపార్ట్మెంట్లు రూ.కోట్లతో కడుతున్నందున్న బిల్డర్లు పెద్దగా పట్టించుకోవడం లేదు. సామాన్య, మధ్య తరగతి వారు మాత్రం ఇటుక ధరలతో ఇబ్బందులు పడుతున్నారు. వెయ్యి ఇటుకలు రూ.6000 నుండి రూ.10 వేలకు పెరగడంతో ఒకేసారి రూ.4000 రేటు అధికంగా చెల్లించాల్సి రావడంతో కంగారు పడుతున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఇల్లు పని ఆగిపోతుందని ఆందోళన చెందుతున్నారు. ఇటుకలకు బదులు సిమెంట్ రాళ్లు వాడదామని అనుకుంటే వాటి రేట్లు పెంచేశారు. సిమెంట్ కట్ట రూ.360 దాకా ఉండటంతో రాయి రేట్లు రూ.16 నుండి రూ.22కు పెంచారు. వంద రాళ్లు రూ.3000 దాకా ఉండటంతో పేదలు సిమెంట్ రాళ్లు కొనుగోలు చేసే పరిస్థితి లేదంటున్నారు. గతంలో సిమెంట్ రాయి ఒకటి రూ.15 రూపాయలు ఉండేదని ఇపుడు రూ.22కి చేరిందని తెలిపారు. ఈనేపథ్యంలో ఇంటి నిర్మాణం చాల కష్టమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆగిన కాలనీ ఇళ్లు

ప్రభుత్వం ఇచ్చిన కాలనీ ఇళ్ల నిర్మాణాలు ఆగాయి. ఇటుకల రేట్లు పెరగడంతో పేదలు కట్టడాలను నిలిపేస్తున్నారు. గన్నవరం, ముస్తాబాద, చిక్కవరం, బిబిగూడెం, వీరపనేనిగూడెం, అల్లాపురం, దావాజిగూడెం గ్రామాల్లో కాలనీ ఇళ్ల నిర్మాణాలు తాత్కాలికంగా ఆగినట్లు చెబుతున్నారు. సిమెంట్ రేట్లతో పాటు ఇటుకల రేట్లు విపరీతంగా పెరిగాయని, ఇల్లు కడితే అప్పులు పెరిగిపోతాయని తెలిపారు. ప్రభుత్వం పే దలకు కాలనీ ఇళ్లు శాంక్షన్ చేయడంతో పాటు మెటీరియల్ ఇనుము, ఇసుక, ఇటుకలు, సిమెంట్ సరఫరా చేస్తే ఇ ళ్లు కట్టుకోడానికి వీలుంటుందని అంటున్నారు. పేదల ఇంటి కల నెరవేరాలంటే ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇస్తే ఇబ్బంది ఉండదనే వాదన ఉంది. మెటీరీయల్ ఇస్తే ఇల్లు కట్టుకోడానికి వీలుంటుందని సామాన్యులు తెలిపారు. ఇటుక రేట్లు పెరగడంతో వ్యాపారం తగ్గిందని వ్యాపారులు వెంకటేశ్వరరావు చెప్పారు. వేలాది రూపాయలు పెట్టుబడితో ఇటుకలు తోలిస్తే ఇళ్ల నిర్మాణం ఆగడంతో కొనుగోలు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.

బైక్ అదుపుతప్పి యువకుడు మృతి

ప్రజాశక్తి-వత్సవాయి : ప్రమాదవశాత్తు బైకు అదుపుతప్పి కింద పడిపోయి మృతిచెందిన సంఘటన మండల కేంద్రమైన వత్సవాయిలో చోటు చేసుకుంది. సేకరించిన సమాచారం మేరకు పెనుగంచిప్రోలు మండలం గుమ్మడి దూరు గ్రామానికి చెందిన కోలుసు వెంకటరావు(24) వత్సవాయి నుండి గుమ్మడిదురు వెళ్తుండగా మార్గ మధ్యలో వత్సవాయి దాటిన తర్వాత బైకు అదుపుతప్పి పొలాల్లో పడిపోయాడు. దీంతో తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మతి చెందారు. పొలాల్లో ఉన్న రైతులు చూసి పోలీసులు సమాచారం ఇచ్చారు. దీంతో వన్ జీరో ఎయిట్ వచ్చి తీవ్ర గాయాలైన వెంకటరావుని పరిశీలించగా మృతి చెందారని తెలిపారు. పోస్టుమర్డర్ నిమిత్తం మతదేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వత్సవాయి ఎస్ఐ అభిమన్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లేబర్ విజిలెన్స్ స్క్వాడ్ దాడులు : మూడు కేసులు నమోదు

ప్రజాశక్తి-మైలవరం : పట్టణంలోని వ్యాపార సంస్థలు, హెూటళ్లలో లేబర్ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి మూడు కేసులు నమోదు చేశారు. గురువారం విజిలెన్స్ టీమ్ సభ్యులు దాడులు చేసి యజమానులు కార్మికుల చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వడం లేదని, బాలకార్మికలతో పనులు చేయించు కుంటున్నారని గుర్తించారు. స్థానికంగా ఉన్న జోజి మెకానిక్ షాపు, కూలర్ సేల్స్ అండ్ సర్వీస్ షాపు,అహ్మద్ బిర్యానీ సెంటర్ లపై కేసులు నమోదు చేసినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు.14 ఏళ్ల లోపు బాలలను పనుల్లో పెట్టుకున్న,కార్మికుల వేతన చట్టం అమలు చేయకపోయినా కేసులు పెట్టడం జరుగుతుందని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు.ఈ దాడుల్లో విజయవాడ, నూజివీడు ప్రాంతాలకు చెందిన కార్మిక శాఖకు చెందిన అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులతో కూడిన విజిలెన్స్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి -నందిగామ : ప్రతి నెల రెండవ తారీకు నుండి 15వ తారీకు మధ్యలో నందిగామ చందర్లపాడు మండలాల నుండి వీరులపాడు మండలం జయంతి గ్రామానికి అక్రమ రేషన్ బియ్యం తరలిపోతోంది. జయంతి నుండి వయా కాకినాడకు రేషన్ బియ్యం తరలిపోతోంది. విజిలెన్స్ సిఐ వసంత్ బాబు బుధవారం రాత్రి అక్రమ రేషన్ బియ్యం తరలించే వారికి చెక్ పెట్టారు. చందర్లపాడు మండలం చందర్లపాడు నుండి తుర్లపాడు వెళ్లే రోడ్డులో చందర్లపాడు గ్రామ శివారు ప్రాంతంలో సుబాబుల్లో అక్రమంగా నిల్వ ఉంచి రేషన్ బియ్యం,ను లోడింగ్ చేస్తున్న బొలెరోవాహనాన్ని విజిలెన్స్ సీఐ వసంత్ బాబు , సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ రామ్మూర్తి రెడ్డి ఉమ్మడి దాడులు చేసి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం లోడును పట్టుకున్నారు. వారిపై 6 ఏ కేసు నమోదు చేసి బొలెరో వాహనాన్ని పోలీస్ స్టేషన్ కి తరలించినట్లు సీజ్ చేసినట్లు విజిలెన్స్ సీఐ వెల్లడించారు.

ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని కౌతవారి అగ్రహారం గ్రామంలో గురుదేవులు గెంటేల వేంకటరమణ చేతులమీదుగా ముత్యాలమ్మ తల్లి విగ్రహ సహదేవతలు ప్రతిష్టా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు మార్తి రామకష్ణ శర్మమ, జొన్నభట్ల కిషోర్ శర్మ, వెంకటరమణ శర్మ, సత్యనారాయణ శర్మ, భక్తులు ఆలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఖాతాలో నగదు మాయం

- పోలీసులకు సవాలు విసురుతున్న సైబర్ నేరగాళ్లు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : బ్యాంక్ ఖాతాలలో నగదు మాయమవుతున్న సంఘటనలు స్థానికంగా కలవరం కల్గిస్తున్నాయి. పోలీసులకు ఫిర్యాదు చేసిన తర్వాత కూడా విడతల వారీగా నగదు మాయం చేస్తూ సైబర్ నేరగాళ్లు పోలీసులకు సవాల్ విసురు తున్నారు. ఆన్‌లైన్ లావాదేవీల పెరుగుదలతో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. సైబర్ మోసగాళ్లు బ్యాంక్ ఖాతా నుండి డబ్బును దొంగి లించడానికి కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే ఆంధ్రప్రదేశ్ విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డిపిఒగా పనిచేస్తున్న జోగి నాగరాజుకు స్థానిక బట్టాయిపేటలోని ఎస్‌బిఐ బజార్ బ్రాంచ్, ఎన్టీఆర్ జిల్లాలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిపిఒగా పని చేస్తున్న జోగి సీతారామకృష్ణకు బందరు కలక్టరేట్ ఆవరణలోని ఇండియన్ బ్యాంక్ బ్రాంచిలలో సేవింగ్స్ ఖాతాలు ఉన్నాయి. ఈ బ్యాంకు ఖాతాల నుండి నగదు విడతలవారీగా మాయం అవుతుండటంతో సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. జోగి నాగరాజు ఖాతా నుండి రూ.15,500, జోగి సీతారామరాజు ఖాతా నుండి రూ.25 వేలు నగదు మాయమైంది. బాధితులు ఇద్దరూ అన్నదమ్ములు కావటం విశేషం. మొదటిగా ఈ నెల ఒకటో తేదీన బాధితుడి నాగరాజు అకౌంట్ నుండి రూ.10 వేలు డ్రా అయ్యాయి. అదే సమయంలో తన ఫోను సిమ్ కార్డు కూడా బ్లాక్ అయ్యింది. కొత్త సిమ్ కార్డు తీసుకుని యాక్టివ్ చేసుకునే లోపు మరో రూ.2000 ఖాతా నుండి సైబర్ నేరగాళ్లు నగదు కొట్టేశారు. కాగా బాధితుడు ఐదో తేదీన బ్యాంకు అధికా రులకు ఫిర్యాదు చేసి, ఖాతాను బ్లాక్ చేసిన గంటల వ్యవధిలో మళ్లీ ఖాతాలోకి నగదు మాయం అవటంతో బాధితుడు లబోదిబో మంటున్నాడు. సైబర్ నేరగాళ్లు తమ ఖాతా నుండి కొట్టేసిన నగదును తిరిగి ఇప్పిం చాలని బాధితులు పోలీసులను వేడుకుంటున్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని పాత మున్సిపల్ సెంటర్‌లో జగ్గయ్యపేట పద్మశాలి సంక్షేమ సంఘం వారి సేవా కార్యక్రమంలో భాగంగా రికార్డు స్థాయిలో 43 వ రోజు గురువారం ఆయుర్వేద మజ్జిగను పంపిణీ చేసారు. పొడుగు తిరుపతి రావు (బిల్డింగ్ మేస్త్రి) సహకారంతో ఎండతీవ్రతతో పట్టణానికి విచ్చేసిన బాటసారులకు ఉచితంగా చల్లటి ఆయుర్వేద మజ్జిగను 3000 మందికి అందజేశారు. సంఘ అధ్యక్షులు పెనుమల్లి చంద్రమౌళి, సంఘ అధ్యక్షులు పెనుమల్లి చంద్రమౌళి, సంఘ పెద్దలు అల్లి రవి చంద్, గోసిక శ్రీనివాసరావు, బొట్ల వీరభద్రం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం :** స్థానిక డాక్టర్.లకిరెడ్డి హనిమిరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన చాలివేంద్రం ద్వారా చేస్తున్న మజ్జిగ పంపిణీ మంగళవారం 24వ రోజుకు చేరింది. కాంప్లెక్స్ లో శ్రీ సాయి శ్రీనివాస సీడ్స్ వారి సహకారంతో బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. దాతలు, నిర్వాహకులు ఎన్.మల్లి కార్జునరావు, ఆలమూరి చంద్రం, పుల్లారెడ్డి (ఐ నీడ్ ఆప్టికల్స్), గోపాల్(మాష్టర్) మసనం సుధాకర్ పాల్గొన్నారు.

పలుచోట్ల వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట గ్రేడ్ 1 శాఖా గ్రంధాలయం నందు 31వ రోజు గురువారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరంంనిర్వహించారు. ముందుగావిద్యార్థులచే పుస్తక పఠనం చేయించారు. తదుపరి విద్యార్థులు బి.ఆర్. అంబేద్కర్, ఝాన్సీ లక్ష్మిభాయ్, డాక్టర్, టీచర్, మహాత్మా గాంధీగా విచిత్ర వేష దారణ చేశారు. వారివారిపాత్రలలో అభినయించడం జరిగింది. ఈకార్యక్రమంలో కవి, ఉపాద్యాయులు దోసపాటి నాగేశ్వరరావు, వినోద్ కుమార్, గ్రంధ పాలకురాలు శ్రీమతి ఆలేటి ప్రభ, గ్రంధాలయ సిబ్బంది రమేష్, బ డి ఎస్ మల్లిక పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** కంచికచర్ల, శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం గురువారం 32 వ రోజు విద్యార్థులకు వివధ కార్యక్రమాలు నిర్వహించారు. డాన్స్ మాస్టర్ నెమలి నవీన్ నానీ ,వైదేశి ఏసుదాసు ఇరువురు కలిసి విద్యార్థులకు డాన్స్ నేర్పించారు. భవిత సెంటర్ ఉపాద్యాయుడు ఎం.కనకారావు క్రాఫ్ట్ వర్క్ విద్యార్థులకు నేర్పించారు. కవి,డ్రాయింగ్ మాస్టర్ నీలం సర్వేశ్వర రావు విద్యార్థులకు పక్షి బొమ్మను నేర్పించారు. హైస్కూల్ తెలుగు మాస్టర్ ఇస్మాయిల్ జనరల్ నాలెడ్జ్ లో భాగంగా ప్రపంచ సముద్ర దినోత్సవం గురించి అవగాహన కల్పించారు. సముద్రం కనీసం 50 శాతం ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తుందని ఐక్యరాజ్యసమితి డేటా సూచిస్తుందన్నారు. యోగా మాస్టర్ నారాయణ విద్యార్థులకు యోగా నేర్పించారు. అనంతరం విద్యార్థులు పుస్తక పఠనం చేశారు. కార్యక్రమంలో గ్రంధాల యాధికారి అల్లూరు రామచంద్రుడు పర్యవేక్షణలో జరిగింది. **ప్రజాశక్తి-మైలవరం :** స్థానిక శాఖ గ్రంథాల యంలో జరిగే వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.గురువారం వెల్వడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులు జెడ్.నరసింహారెడ్డి విద్యార్థులకు ప్లాస్టిక్ వాడటం వలన సమాజానికి ఎంతో హాని జరుగుతుందని ప్లాస్టిక్ వాడటం వలన క్యాన్సర్ లాంటి ప్రమాదకరం వ్యాధులు వస్తున్నాయని ప్లాస్టిక్ ను నివారించాలని అన్నారు.ఈ సంధర్భంగా విద్యార్థులచే బొమ్మలాట,బాలల కథలు చదివించి,చెప్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రంధాల సిబ్బంది సయ్యద్ అహ్మద్, రాజేంద్రప్రసాద్, రాంబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు :** తిరువూరు గ్రేడ్-1 గ్రంథాలయంలో కొన సాగుతున్న వేసవి శిక్షణా శిబిరంలో ఇప్పటివరకు బోధించిన అంశాలపై గురువారం విద్యార్థులకు వివిధ పోటీ లు నిర్వహించినట్లు గ్రంథాలయ అధి కారిణి తెలిపారు. సైన్సు లో క్విజ్, తెలుగు గ్రామర్ పోటీలు జరగగా షేక్ మహబున్నీసా విద్యార్థులకు తల కు పెట్టుకొనే టోపిల తయారుచేసే విధానాన్ని వివరించారని పేర్కొన్నారు. సెయింట్ ఆన్స్ స్కూల్ ఉపాధ్యా యులు నాగేశ్వరరావు చిత్రలేఖనంలో శిక్షణ ఇచ్చినారన్నారు.

తిరువూరులో...

మైలవరంలో...

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
శుక్రవారం 9 జూన్ 2023

రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మచిలీపట్నం పోర్ట్ కేంద్ర బిందువు : పేర్ని

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాలతోనూ వాణిజ్య వ్యాపార సంబంధాలు బలపడి మన రాష్ట్ర ఆర్థిక అభివద్ధికి మచిలీపట్నం పోర్టు కేంద్ర బిందువు కాగలదని మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య తెలిపారు.మచిలీపట్నం పోర్టు నిర్మాణంలో ఉత్తరపు బ్రేక్ వాటర్ గోడ నిర్మాణ పనులకు పేర్ని వెంకట్రామయ్య (నాని) గురువారం మంగినపూడి బీచ్ సమీపంలో సముద్రపు ఒడ్డున భూమి పూజ నిర్వహించారు.అనంతరం పేర్ని నాని మాట్లాడుతూ సౌత్ బ్రేక్ వాటర్ వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత నెల 22వ తేదీన నిర్మాణ పనులకు భూమిపూజ చశారని, కేవలం 17 రోజుల వ్యవధిలోనే 160 మీటర్ల దూరం సముద్రంలో దక్షిణ అడ్డగింపు గోడ నిర్మాణం వేగవంతంగా పూర్తయిందని అన్నారు. చిన్న కొండరాయి మొదలుకొని అర టన్ను బరువు ఉండే భారీ రాయి వరకు సముద్రం అడుగు బాగా నుంచి పూడ్చుకొంటూ వస్తున్నారని, ఇలా సముద్రంలో 2 కిలో మీటర్ల దూరం వరకు పటిష్ఠంగా నిర్మించుకుంటూ ముందుకు వెళతారన్నారు. బందరు పోర్టు నిర్మాణాన్ని విడతల వారీగా చేయాలని ప్రభుత్వం భావిస్తోందని ఎమ్మెల్యే నాని తెలిపారు. మొదటి విడతగా 4 బెర్తుల నిర్మాణంలో ఒకటి మల్టీ పర్పస్ బెర్త్‌కాగా, రెండు జనరల్ కార్గో బెర్తులు, ఒకటి బోగ్గు కోసం కేటాయిస్తారు. ఇందుకోసం రూ.706 కోట్లు ఖర్చు అవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ పోర్టు నిర్మాణం పూర్తయితే 80 వేల టన్నుల బరువుతో వచ్చే షిప్పులు సైతం సురక్షితంగా రాగలుగుతాయన్నారు.

ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు లంకా సూరిబాబు, తంటిపూడి కవిత థామస్ నోబుల్, ముడా చైర్ పర్సన్ బొర్రా నాగ వెంకట దుర్గా భవాని, షేక్ సలార్ దాదా, లంకె వెంకటేశ్వరరావు,బొర్రా విఠల్, షేక్ ముస్తఫా (అచ్చాబా), యువజన నాయకుడు పేర్ని కష్ణమూర్తి (కిట్టూ) తదితరులు పాల్గొన్నారు.

మోపర్రు ఉప సర్పంచ్‌గా కమలకుమారి

ప్రజాశక్తి పెదపారుపూడి : మండలంలోని మోపర్రు గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ బోయిన సాంబశివరావు అనివార్య కారణాల వలన ఆ పదవికి రాజీనామా చేయడంతో ఖాళీగా ఉన్న ఉప సర్పంచ్ స్థానంలో గురువారం ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికకు నందివాడ మండల ఈవోపిఆర్‌డి జి. శ్రీనివాసరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. గ్రామపంచాయతీకి పదిమంది వార్డు నెంబర్లు ఉండగా ఆరుగురు హాజరై సర్పంచ్ తో సహా ఏడుగురు కలిపి జూపల్లి కమల కుమారిని ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ జూపల్లి రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి నారగం సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న నాయకులు

వారాహి యాత్ర గోడ పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి- మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో ఇన్చార్జి బండి రామకష్ణ జూన్ 14వ తేదీ నుంచి ఉభయ గోదావరి జిల్లాలో జరగ బోవు వారాహి యాత్ర గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకష్ణ మాట్లాడుతూ పల్లె నుండి పట్టణాల మీదుగా వారాహి యాత్ర రాష్ట్రమంతా ఉంటుందని తెలిపారు. జనసేన పార్టీ పదవ ఆవిర్భావ సభ మచిలీపట్నంలో నిర్వహించి విజయవంతం అవడం పై రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆనందాన్ని వ్యక్త పరుస్తూ చరవాణిలో సంభాషిస్తూ అభినందించారని వారాహి యాత్రలో కూడా భోజన సదుపాయాల ఏర్పాట్ల పట్ల బాధ్యతలు అప్పచెప్పారని రామకష్ణ తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్రలో మన వంతు బాధ్యతను నిర్వహించాలని మచిలీపట్నం జనసైనికులకు ఇంచార్జ్ బండి రామకష్ణ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డం రాజు, మహమ్మద్ సమీర్,వంపు గడవలచౌదరి, పీతల నాగేశ్వరరావు, పినిశెట్టి వేణు, గంపలకష్ణ, సుదర్శన్, సత్తిబాబు, గణేష్, మణిబాబు,రాజా, ఉచాచంటి, లంకె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీపల్లిలో అంగన్వాడీ బాట

ప్రజాశక్తి-పెడన : మండలంలోని ఎస్వీ పల్లి గ్రామంలో గురువారం అంగన్వాడిబాట కార్యక్రమాన్ని నిర్వహిం చారు. బాలింతలు గర్భిణీలు తీసుకోవలసిన ఆరోగ్య పరమైన జాగ్రత్తల గురించి అంగన్వాడీ కార్యకర్త బి గ్రేస్ వివరించారు. ఎంఎస్కె తోపాటు ఆశ వర్కర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలని వినతి

ప్రజాశక్తి - మొవ్వ : నిభందనల సడలింపుతోనే కౌలు రైతుల మనుగడ సాధ్యమని పలువురు కౌలు రైతులు అధికారులకు తమ గోడువెళ్ళబోసుకున్నారు.అధికార వికేంద్రీకరణలో బాగంగా ఏర్పాటు చేసిన ఆర్బికేల సిబ్బంది ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ కౌలు దారులకు కౌలు కార్డులు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో కౌలు రైతులు అధికారులకు విన్నవించి వినతిపత్రం అందించారు. మొవ్వ మండలం నిడుమోలు ఆర్‌బికే కేంద్రంలో వివిఎ రాంబాబును కలిసి సిసిఆర్సీ చట్టసవరణ ఆవశ్యకతను తెలియజేశారు. భూ యజమాని ప్రమేయం లేకుండా కౌలు కార్డు మంజూరు చేయాలని కోరారు. ఈమేరకు రూపోందించిన వినతిపత్రాన్ని ఆర్బికె సిబ్బందికి అందించారు. ఏపి కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, మద్దుల బసవయ్య ఉప్పలపు. వెంకటాద్రి ,డి వడ్డికాసులు ,కే రాంబాబు, జే .వాసు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

గన్నవరం ఎంపిడిఒగా సత్యకుమార్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండల ఎంపీడీవో గా సత్య కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. తుళ్లూరు ఈఓ పిఆర్డిగా పనిచేస్తున్న ఆయన నుంచి పదోన్నతి పై ఎంపీడీవోగా గన్నవరం వచ్చారు. ఎంపీపీ అనగానే రవిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈఓపిఆర్డి వెంకటేశ్వరరావు, కేసరపల్లి పంచాయతీ కార్యదర్శి ఎం. మౌనిక ఉన్నారు.

ఘనంగా నూతన దేవాలయ ప్రతిష్ట

ప్రజాశక్తి-చల్లపల్లి : మండలపరిధిలోని నడకుదురులో జంపాన వారి అంకమ్మ తల్లి నూతన దేవాలయ ప్రతిష్ట గురువారం ఘనంగా జరిగింది. ప్రతిష్ట మహెూత్సవానికి అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ముఖ్య అతిధిగా విచ్చేసి ఆలయంలో ప్రతిష్ట గావించిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రతిష్ట మహెూత్సవం సందర్భంగా వేలాది మందికి అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొరిపర్తి సురేష్ బాబు, వైసీపీ సీనియర్ నాయకులు సజ్జా బలరాం, జంపాన రత్తయ్య, కేసాని శ్రీను, జంపాన శివప్రసాద్, మంగారావు పాల్గొన్నారు.

నరసింహాపురంలో 'ఫ్యామిలీ డాక్టర్'

ప్రజాశక్తి-కోడూరు : ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ద్వారా గ్రామాల్లోని అవసరమైన వారి ఇంటికే ప్రభుత్వ వైద్యం అందుతుందని అరబిందో కంపెనీ ప్రతినిధి, 104 మచిలీపట్నం డివిజన్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ కాలారి శ్రీనివాస పెరుమాళ్లు అన్నారు.అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్, రాష్ట్ర వైద్య శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 104 సంచార వైద్య శిబిరం, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కష్ణాజిల్లా కోడూరు మండలం కోడూరు శివారు గ్రామమైన నరసింహపురంలోని రామాలయం వద్ద గురువారం నిర్వహించారు. కష్ణా ఎన్టీఆర్ జిల్లాల 104 డిస్ట్రిక్ట్ మేనేజర్ సిహెచ్ శ్రీనివాస్ ఆదేశాలతో మచిలీపట్నం డివిజన్ ఓఈ నరసింహపురంలోని శిబిరాన్ని సందర్శించారు. ఈ శిబిరంలో కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వివేక్ పాల్గొని వైద్య సేవలు అందించారు. 51 మంది రోగులను పరీక్షించి షుగరు, బిపి పరీక్షలు చేసి వారికి నెలకు సరిపడా మందులను ఉచితంగా అందించారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం పై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని వైద్యాధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారితోపాటు హెచ్ వి పద్మజ, గంగారత్నం, ఏఎన్ఎం మీనా కుమారి, 104 కోడూరు మండల డీఈవో కోట ధరణిజ పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు నగదు అందజేత

ప్రజాశక్తి- చల్లపల్లి : మండల పరిధిలోని కొత్త మాజేరు పిఎసిఎస్ లో సభ్యత్వం కలిగి ఇటీవల మరణించిన పాతమాజేరు గ్రామానికి చెందిన రాజులపాటి భాస్కరరావు (80) కి మట్టి ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయలను ఆయన కుమారుడు రాజులపాటి శ్రీనివాసరావుకు మాజేరు పిఎసిఎస్ తరుపున పిఎసిఎస్ చైర్ పర్సన్ అరజా శివశంకర్ గురువారం అందజేశారు. ఈ కార్య క్రమంలో సంఘ సిఇఓ ఎస్ ఎస్ చక్రపాణి, పర్సన్స్ మోతుకూరి నాగమల్లేశ్వరరావు, పల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కిట్టు పంపిణీ

ప్రజాశక్తి-పెడన : మండల పరిధిలోని పెనుమల్లి గ్రామ అంగ న్వాడి స్కూల్‌లో గర్భవతులకు , బాలింతలకు వైఎస్ఆర్ కిట్టును గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పెనుమల్లి సర్పంచ్ గరికపాటి వెంకట రామానాయుడు , ఎంపీటీసీ ఆదిసూరి నారాయణ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

రేపు శ్రీ కోదండరామ స్వామి అభినవ ప్రతిష్ట

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ మండలం కోసూరు గ్రామంలో శ్రీ హనుమాన్ సీతా లక్ష్మణ పరివార సహిత శ్రీ కోదండరామ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఈనెల 10వ తారీఖు (శనివారం) నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆ రామాలయం (క్షత్రియ) ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చందా వెంకటేశ్వరరాజు, రామాలయం అభివద్ధి ట్రస్ట్ బోర్డు నిర్వాహకులు చెందా వీర వెంకట నాగేశ్వరరాజు, బోరుకాటి ప్రసాద్ రాజు, చిన్న వీర వెంకట కుటుంబరాజు పేర్కొన్నారు. విగ్రహ ప్రతిష్టలతో పాటు దారుధ్వజస్తంభ ప్రతిష్ట, శిఖర ప్రతిష్టలు శనివారం ఉదయం ఏడు గంటల 56 నిమిషాలకు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా గురువారం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, అకల్మష హెూమం, నవగ్రహ యజ్ఞం తదితర కార్యక్రమాలకు రుత్వికులు శ్రీకారం చుట్టారు. ప్రతిష్టా కార్యక్రమాలను పెదముత్తేవి ముముక్షువు పీఠాధిపతి శ్రీ సీతా రామస్వామి గురుదేవుల అనుగ్రహంతో శ్రీ వైఖానస ఆగమ శాస్త్ర రీత్యా నిర్వహించుచున్నారు. ఈ కార్యక్రమానికి పొరుగు ప్రాంతాలలో స్థిర నివాసమేర్పర్చుకొన్న గ్రామస్తులు, ఆడపడుచులు తరలిరావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

కౌలు రైతు యాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కౌలు రైతుల కార్డులకు యజమాని సంతకం నిబంధన తొలగించాలని కోరుతూ జరిగే పాద యాత్ర జయప్రదం చెయ్యాలని మండలంలోని అంగలూరు గ్రామంలోని వెలగ చెట్టు సెంటర్‌లో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు బి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కౌలు, రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో 11, 12 తేదీల్లో పాదయాత్ర అనంతరం రాష్ట్ర సీసీఎల్ సి ఆఫీసుకు సామూహిక రాయబారం కార్యక్రమం జయప్రదం చెయ్యాలని తెలిపారు. 10 వ తేదీ ప్రారంభ సభ, 11వ తేదీ ఉదయం తోట్ల వల్లూరు లో పాదయాత్ర ప్రారంభమై రాత్రికి విజయవాడ చేరుతుందని,12 తేదీ ఉదయం తిరిగి ప్రారంభమై సీసీఎల్‌సి రాష్ట్ర కార్యాలయం కు సామూహిక రాయబారం కోసం పాదయాత్రగా వెళతారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. కౌలు రైతు సంఘం మండల అధ్యక్షు లు దావులూరి అజయకర్ మాట్లాడుతూ బ్యాంకు రుణాలు ,పంట నష్ట పరిహారం కూడా అందటం లేదన్నారు.మండల గౌరవాధ్యక్షులు మామిడి బాబూరావు మాట్లాడుతూ కౌలురైతు పేర ఈ-క్రాఫ్ బుకింగ్ చేయాలన్నారు. మండల సహాయ కార్యదర్శి చిలుముల కృష్ణ మాట్లాడుతూ రైతు భరోసా కౌలు రైతులకు అందటం లేదు అని యజమాని సంతకం నిబంధన ఎత్తివేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కంచర్ల ప్రసాద్,రేమల్లి నాగరాజు, జువ్వనపుడి ప్రభాకర్, చిలుముల లక్ష్మణ, కళ్యాణ్, రవి, కొడాలి ఇజ్రాయెల్, చిలుముల సుబ్రహ్మణ్యేమ్, రావాడ బాబు తదితరులు పాల్గొన్నారు

సూక్ష్మ పనులే స్ఫూర్తిదాయకం : కలెక్టర్

ప్రజాశక్తి - గంపలగూడెం : సూక్ష్మ పనులే స్ఫూర్తిదాయకమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు పేర్కొన్నారు గురువారం గంపలగూడెం మండలంలో పెనుగొలను సచివాలయం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, చిన్న చిన్న పనులతోనే గొప్ప గొప్ప మార్పులు వస్తాయని తెలిపారు. సచివాలయ సేవలను సిబ్బంది ప్రజలకు అవసరమైన సేవలు పారదర్శకతలు పెంపొందించాలన్నారు. సామాన్య ప్రజల స్థానంలో ఉండి పనిచేయాల్సిన అవసరం ఉందని, అప్పుడు మాత్రమే సామాన్యుడి అవసరతలు తెలుస్తాయన్నారు. మొదటగా సత్యాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. అక్కడ జరుగుతున్న నాడు నేడు పనుల విషయమై ఆ హెచ్ఎం శేషం రాజును అడిగి తెలుసుకున్నారు. ఈ పనులకై 69 లక్షలకు మంజూరు కాగా కేవలం 25 లక్షల మాత్రమే నిధులు విడుదలైనాయని, మిగిలిన నిధులు వచ్చినట్లయితే పనులు స్పీడ్ చేస్తామని తెలిపారు. కట్టలేరు వంతెన నిర్మాణ విషయమై విలేకరుల ప్రస్తావించగా ఈడాదికి టెండర్ ప్రక్రియ మాత్రమే పూర్తవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వై ప్రసన్నలక్ష్మి, తాసిల్దార్ జి బాలకష్ణారెడ్డి, ఎంపీడీవో వైపి రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ రేగళ్ల పూర్ణచంద్రరావు, ఎంఈఓ సోమశేఖర్ నాయక్ తదితరులున్నారు.

పాఠశాలలో నాడు-నేడు పనులు పరిశీలిస్తున్న కలెక్టర్

విద్యుత్ ఛార్జీలు తగ్గించే వరకు పోరాటం ఆగదు : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : కరెంట్ ఛార్జీల పెంపుపై వైసిపి నాయకులు సమాధానం చెప్పాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలను భారీగా పెంచినందుకు రాష్ట్రప్రభుత్వ వైఖరికి నిరసనగా గురువారం స్థానిక కోనేరు సెంటర్లో విద్యుత్ బిల్లులనుఉ తగుల బెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎన్నడూలేని విధంగా కరెంటు ఛార్జీలను ఏడుసార్లు పెంచారన్నారు. ప్రస్తుతం మరోసారి కరెంట్ బిల్లులను విపరీతంగా పెంచారన్నారు. కరెంట్ ఛార్జీల పెంపుపై వైసిపి నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అనేక మంది ముఖ్యమంత్రులుగా వ్యవహరించారని, ఆయా ముఖ్యమంత్రుల ఐదేళ్ల పాలనలో ఒక్కసారి కరెంట్ ఛార్జీలు పెంచితేనే ఆ ముఖ్యమంత్రి ప్రతిపక్షాల ప్రశ్నలకు సిగ్గు పడేవారన్నారు. కానీ ప్రస్తుతం వైకాపా ప్రభుత్వంలో జగన్ రెడ్డి పాలనలో 4 సంవత్సరాలకే 7 సార్లు అనేక రకాల పేర్లు చెప్పి కరెంట్ చార్జీలను పెంచారన్నారు. మున్సిపల్ ప్రతిపక్ష నేత మరకాని సమతా కీర్తి మాట్లాడుతూ 2014కు ముందు కరెంట్ కొరతతో ఉన్న రాష్ట్రాన్ని చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆయన ముందుచూపు, ఆలోచన విధానాలతో కరెంట్ కొరతను తగ్గించడమే కాకుండా 5 సంవత్సరాల పాలనలో ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచకుండా 24 గంటలు విద్యుత్ అందించారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్పోరేటర్లు అన్నం ఆనంద్, దింటకుర్తి సుధాకర్, చలమలశెట్టి రమణ, నాయకులు, కాసాని భాగ్యారావు, పుప్పాల ప్రసాద్, పి.వి.ఫణి కుమార్, బొడ్డు శ్రీను, సివకోటి రాజేంద్ర ప్రసాద్, అబ్దుల్ అజీమ్, ఊకంటి రాంబాబు, తిరుమాణి నారాయణ, గోకుల శివ, పడమట నాగరాజు, ఫిరోజ్, ఏసు, కట్ట దుర్గారావు, లంకి శెట్టి నీరజ, పాలపర్తి పద్మజ, కర్రెడ్ల సుశీల, లతీ పున్నీసా, ఎన్ వసంతకుమారి, రాగి చంద్రి, మారుతి పాల్గొన్నారు.

నేటి నుండి తాగునీరు సరఫరా

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణ హెడ్ వాటర్ వర్క్స్ నందు జరుగుచున్న వాల్వ్ మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయించి పట్టణ ప్రజలకు తాగునీరు సరపర చేస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. గురువారం నుండి పట్టణంలో యధావిధిగా త్రాగునీరు సరఫరా చేస్తున్నట్లుగా తెలిపారు. అంచనా వేసిన సమయానికి కన్నా ముందుగానే యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు పూర్తి చేసినందులకు కమిషనర్ సి.హెచ్ మల్లేశ్వర రావుకి, ఇంజినీరింగ్ సిబ్బందికి కతజ్ఞతలు తెలిపారు.

ఉదయభానును కలిసిన జిల్లా పంచాయతీ అధికారి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండల అబివృద్ధి అధికారిగా విధులు నిర్వహించిన టీ.యస్ జయచంద్రగాంధీ జిల్లా పంచాయతీరాజ్ అధి కారి (డిపిఓ)గా పదోన్నతి పొందిన సందర్భంగా గురువారం ఉదయభాను స్వగహంలో రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానుని, ఆయన సతీమణి సామినేని విమలభానుని, వారి తనయులు నియోజకవర్గ యువ నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రామిక మహిళల సమస్యలపై 'శ్రీలక్ష్మి' పోరాటం

మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ : సెంట్రల్ సిటీ శ్రామిక మహిళా నాయకురాలు కీర్తిశేషులు సిహెచ్. శ్రీలక్ష్మి జ్ఞాపకార్థం, ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు విజయవాడ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ సెంటర్ రాజీవ్ నగర్ వెళ్లే రోడ్డులోగల, శ్రామిక భవన్ ఆఫీస్ వద్ద శ్రీలక్ష్మీ కుమార్తెలు లక్ష్మీ ప్రసన్న, సూర్యలతలు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎ. కమల ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీలక్ష్మి సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో శ్రామిక మహిళల సమస్యల పైన, స్కీం వర్కర్ల సమస్యల పైన, ఆయా యూనియన్ల రంగాల నిర్మాణం కోసం పాటుపడ్డారన్నారు. అంతేకాకుండా సేటు ఆధ్వర్యంలో జరిగే అనేక పోరాటాల్లో కూడా ఆమె ముందుండేవారని, పోలీసుల అరెస్టులు, మరియు పోలీస్ కేసులను సైతం లెక్క చేయకుండా ధైర్యంగా కార్యకర్తల్ని నడిపించే వారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్, సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎస్.కె . షాహినాబేగం, సిహెచ్ .పైడితల్లి, కె. రోజా రమణి, ఐద్వా నాయకురాలు చింతల అరుణ, బొంగు అమ్ములు, అంగన్వాడి యూనియన్ నాయకురాలు అరుణ, కెవిపిఎస్ యూనియన్ నాయకులు చింతల శ్రీను, ఎస్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ

ప్రజాశక్తి- నందిగామ : శుభకార్యాలలో గిఫ్ట్ బదులు మొక్కలు అందవేయాలని పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు అధ్యక్షులు రామిరెడ్డి శ్రీధర్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా నందిగామ పట్టణంలో పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు రామిరెడ్డి శ్రీధర్ ఆధ్వర్యంలో వెటర్నరీ హాస్పిటల్‌లో వెయ్యి మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎ హెచ్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు పాల్గొని ప్రజలకు మొక్కలు అందజేశారు. అనంతరం వెటర్నరీ హాస్పటల్లో వేప విప్ప , గానుగ నమిలి, నారా సీమ, బాదం పలు రకాలు నీడనిచ్చే చెట్లను నాటడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మానవజాతి మునుగడకు భావితరాల భవిష్యత్తుకు మొక్కలు పెంపకం ఎంతగానో అవసరం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై ప్రదీప్‌చంద్ర, స్వరూప,రాధ, కమల, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద రైతులకి, వ్యవసాయ సిబ్బందికి డ్రోన్‌పై అవగాహన కల్పిస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి రెంటపల్లి సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీపై డ్రోన్స్ అందిస్తోందని, రైతుల వినియోగించుకోవాలని తెలిపారు. ఈ డ్రోన్ నడపటానికి ప్రభుత్వం ఉచితంగా పౌర విమానయానశాఖ ద్వారా అనుమతి పొందిన సంస్థ ద్వారా శిక్షణ అందిస్తుందని తెలిపారు. శిక్షణ పొందాలంటే కనీసం ఇంటర్ విద్యార్హత, పాస్పోర్ట్ వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గరుడా కంపెనీ వారు డ్రోన్ ద్వారా మందు పిచికారి చేయడం చూపించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ బత్తుల వెంకటేశ్వరరెడ్డి, గ్రామ సర్పంచ్ మల్లాది రాణి, పాక్స్ చైర్మన్ బత్తుల శ్రీనివాసరెడ్డి, ఉద్యాన అధికారి నరేంద్ర, వ్యవసాయ అధికారి, విస్సన్నపేట రాజ్యలక్ష్మి, రైతులు, అధికారులు

పాఠశాలలకు జగనన్న విద్యా కానుక కిట్లు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని జగన్నన్న విద్యా కానుక స్టాకు పాయింట్ నుంచి జగన్నన్న విద్యా కానుక కిట్లులో భాగంగా మండల విద్యాశాఖాధికారి ధారవత్ రవీంద్ర నాయక్ మండలంలోని పాఠశాలకు ఎమ్మార్పీ ద్వారా పంపిణీ చేశారు. విద్యార్థులకు 3 జతలు యూనిఫామ్, 1 స్కూల్ బ్యాగ్ , పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, షూస్, రెండు జతల సాక్సులు, బెల్టులు, 1 వ తరగతి లో చేరిన విద్యార్థులకు, 6 వ తరగతిలో చేరిన విద్యార్థులకు డిక్షనరీలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల స్టాకు పాయింట్ నుండి గత వారం రోజులుగా 15 మంది మండల రిసోర్స్ సిబ్బంది ద్వారా జగన్నన విద్యా కానుక కిట్లును పాఠశాల లకు ట్రాన్స్ పోర్ట్ ద్వారా పాఠశాలలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర మాట్లాడుతూ మండలంలోని 8,116 మంది విద్యార్థులకు నాణ్యతతో కూడిన జగనన్న విద్యా కానుక కిట్లును పాఠశాలలకు పంపిణీ చేసామన్నారు. అదే విధంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జూన్ 12 పాఠశాల పునః ప్రారంభం రోజున గ్రామంలోని ప్రజాప్రతినిధులున్ను, కమిటీ సభ్యులును, గ్రామ పెద్దలు ను ఆహ్వానించి వారి చేతులు మీదుగా జగనన్న విద్యా కానుక కిట్లును అందజేయాలని, విద్యార్థులు బయోమెట్రిక్ హాజరు వేయించాలని తెలిపారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయింపు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కంచికచర్ల : గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో సమగ్రాభివద్ధికి నిధుల కేటాయిస్తున్నట్లు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. కంచికచర్ల సచివాలయం 1 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి కావటంతో, ప్రభుత్వం కేటాయించిన 20 లక్షల రూపాయలు మరియు మండల పరిషత్ నిధులు 4 లక్షల రూపాయల వ్యయం తో చేపట్టిన సిసి రోడ్లు, కల్వర్టులు, అఃతర్గత రహదారుల అభివద్ధి పనులకు గురువారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు శంకరరావు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నియోజకవర్గ అభివద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. కంచికచర్ల పట్టణ అభివద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు చెప్పారు. గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం వలన ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడంతో పాటు, ఆ సచివాలయం పరిధిలోని అభివద్ధి పనులకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రూ.20 లక్షల నిధులు మంజూరు చేస్తుందన్నారు. తద్వారా అభివద్ధి కూడా వేగవంతంగా జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, ఎంపిపి బషీర్, వైసిపి నాయకులు కాలవ వాసు, ఎంపీటీసీ , ఇన్చార్జి సెక్రటరీ మహ్మద్ ఖాదర్ మీర్జావలి ఎంపిటిసిలు, మాడుగుల మధు, నాగపుష్పలీల పాల్గొన్నారు.

అభివద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజలను భయపెట్టేలా వైసిపి పాలన : కొల్లు

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్

ప్రజలను భయపెట్టేలా వైసిపి ప్రభుత్వ పాలన సాగుతోందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర ఆరోపించారు. మచిలీపట్నం టిడిపి నియోజకర్గ కమిటీ ఆధ్వర్యంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం అరిసేపల్లి గ్రామపంచాయతీలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో కనీసం చిన్న అభివృద్ధి కార్యక్రమాలను కూడా వైసిపి ప్రభుత్వం చేపట్టడం లేదన్నారు. రహదారులు అద్వానంగా నడవలేని పరిస్థితుల్లో ఉన్నాయనీ, తాగడానికి మంచినీరు లేదనీ, మౌలిక సదుపాయాలు గురించి పట్టించుకునే నాథుడే లేదని విమర్శించారు. దీని గురించి ప్రశ్నిస్తే వారిని వాలంటీర్లు, సచివాలయాల

టిడిపి పత్రాలను అందజేస్తున్న కొల్లు రవీంద్ర

ద్వారానో భయపెట్టి పింఛన్‌ను తొలగిస్తామనీ, సంక్షేమ పథకాలను రద్దు చేస్తామంటూ భయపెట్టి వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, లంకె నారాయణ ప్రసాద్, మరకాని పరబ్రహ్మం, ఇన్‌ఛార్జి లంకే శేషగిరి, మదిరెడ్డి శ్రీను, గ్రామ పార్టీ నాయకులు ఉల్లి బసయ్య, కొండేటి శివ, రాష్ట్ర పెరిక సాధికార సభ్యులు రామదేని వేణు, చండీక పాండురంగారావు, చండీగ ఉపేంద్ర మణీంద్ర, మోకా కృష్ణ, నాంచారయ్య మరియు పార్టీ నాయకులు కొక్కిలిగడ్డ నాగ రమేష్ , రాష్ట్ర రజక సాధికార సభ్యులు ఊకంటి రాంబాబు, కట్టా అంజిబాబు, గోకుల్ శివ, పడమట నాగరాజు, మరకాని వాసు, రాజులపాటి నాగబాబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మండలి బుద్ధప్రసాద్

మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : బుద్ధప్రసాద్

అవనిగడ్డ : తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం నిర్వహించిన 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంపై నియోజకవర్గ స్థాయిలో చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద మాట్లాడుతూ మహానాడులో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని కల్గించిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి కర్ర సుధాకర్, రైతు నాయకులు బావిరెడ్డి వెంకటేశ్వరరావు, మత్స్యకార సంఘం నాయకులు లకనం నాగాంజనేయులు, బండే రాఘవ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత

పామర్రు ఎంఎల్‌ఎ అనిల్‌కుమార్

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రప్రభుత్వం నిరంతరం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. పమిడిముక్కల మండలంలోని బొడ్డువానిగూడెంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ అమ్మఒడి, నాడు-నేడు, రైతు భరోసా, చేయూత, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో

ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న పామర్రు ఎమ్మెల్యే అనిల్

భాగంగా జగనన్న వైఎస్సార్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్యామిలీ డాక్టర్, ఆరోగ్యశ్రీ లాంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో సిఎం వైఎస్ జగన్, పామర్రు నియోజకవర్గం నుంచి తాను అత్యధిక మెజార్టీతో గెలుపొందుతామన్నారు. అగినపర్రు గ్రామపంచాయతీ పరిధిలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్నెట్ సెంటర్ల నిర్మాణాలు జరిగాయన్నారు. అగినపర్రు ఉన్నత పాఠశాల నాడు-నేడు ద్వారా కొత్త రూపు సంతరించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాసాని వేదసుప్రజ, గ్రామ సర్పంచ్ కోట మణిరాజ్, పమిడిముక్కల మండల వైసిపి అధ్యక్షులు యలమంచిలి గణేష్, మామిళ్ళపల్లి సర్పంచ్ ఆముదాలపల్లి సుబ్రహ్మణ్యం, పాతూరు చంద్రపాల్, పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, మారుపాక మహేశ్వరరావు, మట్టా వెంకటరత్నం, పంచాయతీరాజ్ ఎఇ శరాబంది రాజు, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, యేనుగు మస్తానరావు, కంబపు రాంబాబు, కాసాని శ్రీనివాసరావు, అజీజ్, గ్రామ కార్యదర్శి ప్రసాద్, అక్కినేని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గామల్లేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-పమిడిముక్కల

పమిడిముక్కల మండలంలోని అమీనాపురంలోని ఆలయంలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గురువారం వైభవంగా జరిగింది. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

పూజల్లో పాల్గొన్న కైలే అనిల్‌కుమార్

ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ వైసిపి పాలనలో వర్షాలు ఏటేటా బాగా కురుస్తుండటంతో వ్యవసాయం బాగా జరుగుతోందన్నారు. రైతులు చక్కగా పంటలు పండిస్తూ మంచి దిగుబడులు సాధిస్తున్నారన్నారు. అమీనాపురం గ్రామాభివృద్ధికి తనవంతుగా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు పోరంకి వరప్రసాద్, రాము, ఆలయ కమిటీ సభ్యులను కైలే అనిల్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు యేనుగు మస్తానరావు, కాసాని శ్రీనివాసరావు, కంబపు రాంబాబు, పాతూరు చంద్రపాల్, అజీజ్, మారుపాక మహేశ్వరరావు, అమీనాపురం పిఎసిఎస్ అధ్యక్షులు కోటంరాజు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంల బదిలీ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం వీరపనేనిగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎం వెంకటేశ్వరరావును పునాదిపాడు జిల్లా పరిషత్ హైస్కూలుకు బదిలీ చేశారు. గన్నవరం బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం అనిత ఉంగుటూరు హైస్కూల్‌కు బదిలీపై వెళ్లారు. దావాజీగూడెం హైస్కూల్ హెచ్‌ఎం విజయ రామారావు వణుకూరు జిల్లా పరిషత్ హైస్కూలుకు, రేమల్లె జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్‌ఎం ఝాన్సీ గన్నవరం బాలికోన్నత పాఠశాలకు వచ్చారు. దావాజీగూడెం స్కూలుకు సాంబశివరావు హెచ్‌ఎంగా వచ్చారు

చెక్కులను అందజేస్తున్న డిఆర్‌ఒ వెంకటేశ్వర్లు

నిరుపేదలను ఆదుకోవడం అభినందనీయం

బెరాకా మినిస్ట్రీస్ చెక్కులు పంపిణీచేసిన డిఆర్‌ఒ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

నిరుపేదలను ఆదుకోవడంలో మచిలీపట్నం బెరాక మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ సేవా స్ఫూర్తి అభినందనీయమని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. బెరకా మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన నిరుపేదలైన 19 మంది వివిధ కారణాలతో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా, ఇంటి నిర్మాణం కోసం అవసరమైన సామగ్రి, ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న వారికి వైద్య ఖర్చులు, విద్య, వ్యాపార కోసం రూ:12 లక్షల చెక్కులను, సామగ్రి రూపంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా గురువారం కలక్టరేట్ ఆవరణలో లబ్దిదారులకు పంపిణీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ పేద ప్రజలకు తన వంతు సహాయం అందిస్తున్న కిరణ్‌పాల్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పేదలకు అండగా నిలవాలని సూచించారు. ఎంతోమందికి ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న కిరణ్‌పాల్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ నాగిశెట్టి డానియల్, వెలుగు ఫౌండేషన్ చైర్మన్ చందమామ బాబు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'భవిష్యత్తుకు గ్యారంటీ' బ్రోచర్ల ఆవిష్కరణ

గుడివాడ : ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు టిడిపి పూర్తి భరోసా ఇస్తుందని మాజీ ఎమ్మెల్యేలు నల్లగట్ల సామిదాసు, రావి వెంకటేశ్వరరావు చెప్పారు. గురువారం స్థానిక శోభన కాంప్లెక్స్‌లో భవిష్యత్తుకు గ్యారంటీపై గుడివాడ నియోజవర్గ టిడిపి నాయకులకు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో అవగాహన సదసును ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా నల్లగట్ల స్వామిదాసు, రాష్ట్ర మహిళా కార్యదర్శి సాయిన పుష్పవతి టిడిపి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ బ్రోచరును విడుదల చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ కాకర్ల సుభాస్‌చంద్రబోసు(సురేష్), తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు గోవాడ శివా, నందివాడ మండల అధ్యక్షుడు సన్యాసిరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, నాయకులు యలమంచిలి సతీష్, కంచర్ల సుధాకార్, పొట్లూరి వెంకటకృష్ణారావు, శొంఠి రామకృష్ణ, నెరుసు కాశీ, కర్రే గిరి, సమ్మెట బ్రహ్మజీ, అడుసుమిల్లి మోహనరావు, దాసు శ్యామ్‌ప్రసాద్, శొంఠి నాగేశ్వరరావు తదితరులు

కూచిపూడి హైస్కూల్ హెచ్‌ఎంగా సాయికుమార్

ప్రజాశక్తి - మొవ్వ

మొవ్వ మండలం కూచిపూడిలోని శ్రీ సిద్ధేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులుగా నెమ్మాని శేషసాయి కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీ ప్రక్రియలో భాగంగా ఆయన చినముత్తేవి జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి కూచిపూడికి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు పాఠశాల హెచ్‌ఎంగా కొనసాగిన అన్నే లక్ష్మీ కుమారి ఎన్టీఆర్ జిల్లాలోని పటమటలంక బాలికల హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలుగా బదిలీపై వెళ్లారు. కూచిపూడి పాఠశాల హెచ్‌ఎంగా బాధ్యతలు చేపట్టిన సాయికుమార్‌ను రికార్డ్ అసిస్టెంట్ రెడ్డి, సి ఆర్ పి తాతా సమర్పణరావు, నైట్ వాచ్మెన్ మహంకాళి సత్య శ్రీనివాస్, ఆయా సిహెచ్ భారతి లతోపాటు శ్రీ బాలాత్రిపురసుందరి, గ్రంథాలయ పాలకులు వైవి ఫణికుమార్ , గ్రామప్రముఖులు కావూరి పూర్ణచంద్ర శర్మ, జోశ్యుల సీతారామ పవన్ కుమార్, తెలుగు పండిట్ జమ్మలమడక శ్రీనివాస్ తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన నెమ్మాని శేష సాయికుమార్‌ని గ్రామస్తులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

నెమ్మాని శేషసాయికుమార్‌ను అభినందిస్తున్న గ్రామస్తులు

దుర్గాఘాట్ పరిశుభ్రతకు చర్యలు : కర్నాటి

ప్రజాశక్తి-వన్‌టౌన్

కృష్ణానది దుర్గాఘాట్‌లో వ్యర్థాలు లేకుండా, ఘాట్‌లో పాచి పట్టకుండా పరిశుభ్రతకు చర్యలు తీసుకుంటామని దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు తెలిపారు. దుర్గగుడి ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు దుర్గాఘాట్‌ను గురువారం పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు మరియు సభ్యులు దుర్గా ఘాట్‌ను పరిశీలించి మహిళా భక్తులు దుస్తులు మార్చుకునేందుకు రూమ్స్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని మరియు పవిత్ర కష్ణానదిలో భక్తులు స్నానం ఆచరించుటకు గాను దుర్గాఘాట్ నందలి దేవస్థానం వారు చేపట్టిన స్నాన ఘాటు నందలి వ్యర్థాలు తొలగించుట మరియు క్లీనింగ్ బోటు ద్వారా క్లీనింగ్ తదితర పనులను పరిశీలించారు. అలాగే శానిటేషన్ మరియు సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. రానున్న రోజుల్లో స్నాన ఘాట్ నందు భక్తులు పవిత్ర కష్ణానది యందు పుణ్య స్నానం ఆచరించుటకు దేవస్థానం వారు అన్ని చర్యలు చేపట్టుట జరిగిందని ఆలయ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, బచ్చు మాధవీ కష్ణ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. దుర్గగుడిలో జరిగే నిత్యాన్నదాన పథకానికి హనుమాన్ జంక్షన్‌కు చెందిన మానస పర్వతనేని కుటుంబ సభ్యులు రూ.1,00,116 నీల్ కష్ణ, నేహాల్ కష్ణ పేరున అన్నదానం జరిపేందుకు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబుని కలిసి విరాళంగా అందజేశారు.

దుర్గాఘాట్‌ను పరిశీలిస్తున్న చైర్మన్ కర్నాటి రాంబాబు

ఎవరి లాభం కోసం బదిలీలు : యుటిఎఫ్

ప్రజాశక్తి-నందిగామ: ఉపాధ్యాయుల బదిలీల్లో నందిగామ మండలంలో విద్యాశాఖ అధికారులు ఎవరి లాభాన్ని ఆశించి పని చేస్తున్నారని యుటిఎఫ్ ఎన్టిఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు విమర్శించారు. గురువారం సాయంత్రం విలేకర్లతో మాట్లాడుతూ నందిగామ మండలంలో, పట్టణంలోని పాతబస్టాండు మండల పరిషత్ ప్రాథమికోన్నత ఉర్దు మీడియం పాఠశాలలో సెకండరీ గ్రేడ్ తెలుగు మీడియం ఉపాధ్యాయుడు పోస్టు ఖాళీ లేదని నందిగామ మండల విద్యాశాఖ అధికారి ప్రకటించి, ఆ పోస్టును వెబ్ ఆప్షన్‌లో ఖాళీ చూపించటం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. పైగా ఆ విషయం జిల్లా విద్యాశాఖ అధికారికి కూడా తెలియజేశానని చెప్పుతున్నారని, అక్కడ పని చేసే సెకండ్ గ్రేడ్ తెలుగు ఉపాధ్యాయుడుని తప్పనిసరి బదిలీకి దరఖాస్తు చేసుకోమని, వెబ్ ఆప్షన్ పెట్టుకోమని విద్యాశాఖ అధికారి తెలియజేశారని,దీంతో సదరు ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కాని ఎస్‌జిటి వెబ్ ఆప్షన్ ఖాళీలలో సదరు పోస్టును ఖాళీగా చూపించటం వల్ల బదిలీలకు దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులు కోరుకునే అవకాశం ఉందన్నారు. ఉన్న ఉపాధ్యాయుడును తీసి వేసి వేరే ఉపాధ్యాయుడుకు విద్యాశాఖ అధికారులు అవకాశం కల్పించటం ఎవరి లాభాన్ని ఆశించి చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ విషయాన్ని యుటిఎఫ్ తరపున ఖండిస్తున్నామని, అక్కడ పని చేసే ఉపాధ్యాయుడుకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నందిగామ మండలం ప్రధాన కార్యదర్శి చిన్నం నరసింహారావు, అధ్యక్షులు గోనెగుంట్ల యలమందయ్య, జె.గంగరాజు, వెంకటాద్రి, శ్రీనివాసరావు, రమణయ్య పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ

కన్నులపండువగా పుష్పాభిషేకం

ప్రజాశక్తి-వన్‌టౌన్: చిట్టినగర్‌లోని పద్మావతి గోదాదేవి సమేత గరుడాచలస్థిత శ్రీ వేంకటేశ్వరస్వామి ద్వాదశ బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం పుష్పయాగం ఘనంగా జరిగింది. వివిధ రకాల పుష్పాలతో శ్రీవారిని అలంకరించారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ శ్రీవారిని దర్శించుకుని బ్రహ్మోత్సవాల్లో విశేష సేవలను అందించిన అర్చకులకు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. డీసీపీ విశాల్ గున్ని శ్రీవారిని దర్శించుకుని పూజలు చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉట్టి విష్ణువర్ధన్‌రావు స్వామివారికి వజ్రకవచం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ,కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పొట్నూరి దుర్గాప్రసాద్, మజ్జి ఈశ్వరరావు, కామందుల నరసింహారావు, పిళ్ళా విజయ్, పోతిన బేసికంటేశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

NOTICE

Before the Hon'ble District Cunsumers Redressal Forum, Eluru, West Godavari District

C.C. No. 2/2023

Between:

Sri Ghanta Satyanarayana ...**Complainant**

Vs

The Managing Director, Radha Madhav, Auto Mobiles (P) Ltd., Vijayawada and another ...**Opposite Parties**

To:

The Managing Director, Radha Madhav, Auto Mobiles (P) Ltd., Door No. 5-110, Besides AP Seeds Corporation, NH-5, Prasadampadu, Vijayawada, Krishna District.

It is hereby informed that you are intentionally avoiding to take notice in the above matter by the orders of the Hon'ble Forum it is informed that you will be appeared on **20-06-2023 at 10.30 AM** befoer the Hon'ble Forum without fail. Otherwise the matter will be decided in your absence. Hence the notice.

D.SATYANARAYANA (DSN)

Eluru — Counsel for Complainant

Dt.08-6-2023 — Cell: 9440358528

మొదటిపేజీ తరువాయి

విద్యా కానుక పంపిణీకి చర్యలు

జగనన్న విద్యా కానుక కిట్లలో భాగమైనా పుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్, బెల్టు, శాతం యూనిఫారం, షఉస్, డిక్షనరీలను విద్యార్థులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని వివరించారు. నాడు-నేడు పనులలో భాగంగా ఈనెల 12వ తేదిన పాఠశాలలు ప్రారంభించే నాటికి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. డా.వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా అవ్వాతాతలకుజిల్లాలో 2 లక్షల 8 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించాలనే లక్ష్యం కాగా ఇప్పటికే 99 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఇంకనూ నిర్వహించవలసిన కంటి పరీక్షలను వారానికి 10 వేలు పరీక్షలను లక్ష్యంగా నిర్దేశించుకుని సెప్టెంబర్ మాసంలోగా పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నామన్నారు. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న వత్సవాయి మండలంలోని భీమవరం , విజయవాడ రూరల్ మండలంలోని నున్న గ్రామాలలో స్థల సేకరణ సమస్య పరిష్కారం కాబడి, స్థలం కేటాయింపు జరిగిందని, త్వరితగతిన ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఢిల్లీరావు ప్రధాన కార్యదర్శికి వివరించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి డిఇఓ సివి రేణుక, సమగ్ర శిక్ష అభియాన్ అడిషన్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ జి. మహేశ్వరరావు, డియంహెచ్‌వో డా. యం సుహాసిని, ఐసిడిఎస్ పిడి జి.ఉమాదేవి, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ జె. సుమన్, తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎక్కడి చెత్త అక్కడే

హనుమాన్‌పేట, అయోధ్యనగర్, మధురానగర్, గుణదల మీదుగా ప్రయాణిస్తుంది. బందరు కాలువ కింద 1.51లక్షల ఎకరాలు సేద్యం చేస్తున్నారు. అవనిగడ్డవైపు 1.37లక్షల ఎకరాలు సాగులో ఉంది. మొత్తం 60 చెరువులకు దీని ద్వారా నీటిని నింపుతున్నారు. ప్రస్తుతం రైవస్, ఏలూరు కాలువల కింద 3.33లక్షల ఎకరాలు సాగులో ఉన్నాయి. అంతేకాకుండా ప్రకాశం బ్యారేజీ నుంచి వెళ్లే మూడు ప్రధాన కాలువల కింద జిల్లాలో దాదాపు 383 చెరువులను నింపడం ద్వారా 500 గ్రామాలకు పైగా తాగునీటిని అందిస్తున్నారు. మురుగు నీరుగా మారుతుండటంతో ఈ నీటిని వినియోగించలేమని గ్రామాల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. విజయవాడలో రోజుకు దాదాపు 550 టన్నుల చెత్త వెలువడుతుంటే ఇందులో కనీసం 20శాతం కాలువల్లో పడవేస్తున్నారు. కాలువలన్నీ ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలతో నిండి పోతున్నాయి. ఇలా మురికి కూపాలుగా మారిన కాల్వలు దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. అంతేకాకుండా దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. ఈ పరిస్థితిపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తు ప్రమాదకరంగా ఉంటుందని జనాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

టికెట్ ఇవ్వకపోతే స్వతంత్రంగా పోటీ

గద్దె రామమోహన్‌రావు, వైసిపి ప్రజాప్రతినిధులు ఉన్నారే తప్పా..."ఇన్‌చార్జ్‌లు గొట్టంగాళ్లు" అంటూ తీవ్రమైన పదజాలంతో పలు సార్లు ఉచ్చరిస్తూ విలేకరులను రాసుకోండని ఎంపి కేశినేని అనడం గమనార్హం. పార్టీ అధినాయకత్వం తన పట్ల ఎలా వ్యవహరిస్తున్నా...నియోజకవర్గం ప్రజలు తన పట్ల చాలా కంఫర్ట్‌గా ఉన్నారని చెప్పారు. టిడిపితోనే కాకుండా...మిగిలిన పార్టీలన్నింటితోనూ తనకు మంచి సంబంధాలున్నాయన్నారు. ఇటీవల జరిగిన పార్టీ మహానాడు కార్యక్రమానికి తనకు ఆహ్వానం లేదన్నారు. రాష్ట్రంలో ముగ్గురు టిడిపి ఎంపిలు, ఒక రాజ్యసభ సభ్యులుంటే... వీరెవరికీ ప్రాధాన్యతనివ్వకుండా... మహానాడు వేదికపై నుంచి ఎంపి కింజరపు రామ్మోహన్‌నాయుడు ఒక్కడే మాట్లాడతాడన్నారు. అతనికే ప్రాధాన్యతనిచ్చినపుడు తన అవసరం లేనప్పుడు తాను వెళ్లాల్సిన పని ఏమిటని విలేకరులను ప్రశ్నించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఇటీవల తన నియోజకవర్గ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి తనకు కనీసంగా ఆహ్వానం కూడా పంపలేదన్నారు. కానీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు మాత్రం ఆ కార్యక్రమానికి వచ్చాడన్నారు. పార్టీ నేతలే అలా చేసినప్పుడు ప్రజల్లోకి ఎలాంటి సంకేతాలను వెళ్తాయన్నారు. పొమ్మనలేక పొగపెట్టినట్లుగా పార్టీ అధినాయకత్వమే అలా వ్యవహరిస్తుంటే తాను ఏమి సమాధానం చెప్పగలనన్నారు. నియోజకవర్గ ప్రజలు తనతోనే ఉన్నారని,'ఫైట్‌సైట్' ప్రజాభిప్రాయ సేకరణ పెట్టి కేశినేని కావాలా... వద్దా అని ప్రజలను కోరితే తేలిపోతోందన్నారు. బెజవాడ...ఇక్కడి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం తాను పని చేస్తానని చెప్పారు. పార్టీ అధినేత చంద్రబాబు పిఏ ఫోన్ చేసి, ఢిల్లీ రమ్మన్నారని అన్న తరువాత తాను కూడా అదే ఫ్లైట్‌లో వెళ్లాల్సి రావడంతో కలిసి ఢిల్లీ వెళ్లానన్నారు. తాను కలుగు చేసుకొని అధినాయకుడితో మాట్లాడేది ఏమీలేదన్నారు. చంద్రబాబు పిలిచి మాట్లాడితే తాను మాట్లాడతానే తప్ప స్వయంగా వెళ్లి ఇక్కడి పరిణామాలపై మాట్లాడేది ఏమి ఉండబోదన్నారు.

IN THE COURT OF THE MACT CUM II ND ADDL CHIEF JUDGE CITY CIVIL COURT : AT HYDERABAD

M.V.O.P.No. : **524** of **2020**

Between:

S Jagadish ...Petitioner

AN D

New Morning Star Travels and others ...Respondents

To, Respondent No.3

K Samsan Babu, S/o Yesuratnam, aged 50 years, Occu : Driver, R/o: 66-34-2, Mogalrajapuram, Vijayawada, Krishna District - 520 010.

Please take notice that the Petitioner had filed the above Case for grant of Compensation for the injuries sustained in Motor Vehicle Accident which occurred on 18-08-2018 under the limits of P.S. KPHB Colony.

The above case is posted to 14-7-2023 at 10-30 AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in Person or through an Advocate, else the Case will be decided Exparte.

(BY ORDER OF THE COURT)

K. ANAND REDDY

D.VENKAT RAMANA

Advocates for the Petitioner

Off.: Flat No.212, Jamuna Towers, Opp. Yashoda Hospital, Malakpet, Hyd-36.

Cell : 9848052455, 9848051707

IN THE COURT OF THE HON'BLE I ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD

O.P.No. **785** OF **2022**

Between:

P. David Raj ...Petitioner

AND

Ch. Naresh and others ...Respondents

To,

R-2: M/s. Sri. SCL Infratech Ltd., Reptd by its Manager, Occ: Owner of the Crime Vehicle, R/o. H.No. 6-58/1, Neni Nagar, Velpur Road, Uppalur, Kankipadu, Krishna District, Andhra Pradesh-521247.

NOTICE

Please take notice that the above Petitioners have filed the above O.P. for compensation against R1 & R3 and you Respondent No. 2. Several times notices were issued to you through court and R.P. but you have failed to receive the same. The case is posted on the day of **18-07-2023** for your appearance, on that day you have to appear either personally or through your counsel at 10.30 a.m. otherwise the matter will be decided in your absence.

(BY THE ORDER OF THE COURT)

Sd/- **L.R.PRAKASH,**

K. DIVYA,

Advocates,

H.No. 10-308/A/2,

Vasanthapuri Colony,

Malkajgiri, Hyderabad.

Cell: 9866611022

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడాన్ని

హర్షిస్తూ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కృష్ణాజిల్లా అధ్యక్షులు ఉల్లి కృష్ణ, సంఘ నాయకులు హేమ ప్రకాష్, వైసిపి నాయకులు షేక్ సిలార్ దాదా, పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), పలువురు కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

కొమ్మారెడ్డికి డిలైట్‌ఫుల్ కస్టమర్ అవార్డు

ప్రజాశక్తి-బంటుమిల్లి

బంటుమిల్లికి చెందిన కొమ్మారెడ్డి హైస్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి

కొమ్మారెడ్డి కిశోర్‌ను సత్కరిస్తున్న యూనియన్ బ్యాంకు ప్రతినిధులు

కిషోర్ యూనియన్ బ్యాంకు వారు అందించే డిలైట్‌ఫుల్ కస్టమర్ అవార్డును అందుకున్నారు. మచిలీపట్నంలో జిల్లా పరిషత్ హాలులో యూనియన్ బ్యాంక్ మచిలీపట్నం రీజనల్ ఆఫీస్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నారు. యూనియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ వికాస్‌సింగ్ (ముంబై), రీజనల్ హెడ్ వెంకట్రావు, వివిధ విభాగాల అధికారులు, రీజియన్ పరిధిలోని 53 బ్రాంచిల మేనేజర్లు పాల్గొన్నారు. జనరల్ మేనేజర్ వికాస్ సింగ్ చేతులమీదుగా కొమ్మిరెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. అవార్డును అందుకున్న కిశోర్‌ను పలువురు ప్రముఖులు అభినందిచారు .

మొవ్వ పిఎసిఎస్‌లో వరి విత్తనాలు అమ్మకం

ప్రజాశక్తి - మొవ్వ

ఖరీఫ్ సీజన్‌లో వరిసాగుకు అవసరమైన వివిధ రకాల వరి వంగడాల అమ్మకం మొవ్వ పిఎసిఎస్‌లో ప్రారంభించామని పిఎసిఎస్ సిఇఒ జె.సత్యనారాయణ తెలిపారు. రైతుల అవసరాల మేరకు తొలివిడతగా సుమారు 30 టన్నుల విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. 1061రకం 30 కిలోల బ్యాగ్ రూ.1050, 1262 రకం 25 కిలోల బ్యాగ్ రూ.950, 1318 రకం 25 కిలోల బ్యాగ్ రూ.880, 5204 రకం 25 కిలోల బ్యాగ్ రూ.840లకు విక్రయిస్తున్నట్లు సిఇఒ వివరించారు. అవసరమైన రైతులు పనివేళల్లో విత్తన నాణ్యతను స్వయంగా పరిశీలించుకోవచ్చునని తెలిపారు.

కౌలు రైతుల సమస్యలపై పోరాటం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పెద్దఎత్తున పోరాటానికి దిగుతున్నామని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు వెల్లడించారు. తోట్లవల్లూరులో గురువారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలుదారులందరికీ కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలనీ, సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ పాదయాత్రలు, జీపు యాత్రలు చేపట్టామన్నారు. ఈనెల 10న తోట్లవల్లూరు గ్రామంలో

పాదయాత్ర ప్రారంభ సభ జరుగుతుందన్నారు. 11న వల్లూరు పాలెం నుండి పాదయాత్ర కొనసాగుతూ 12న విజయవాడ ప్రకాశం బ్యారేజీ మీదుగా సీసీఎల్ఏ ఆఫీసు మంగళగిరి చేరుకొని కౌలు రైతులకు న్యాయం చేయాలని పోరాటం సాగిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం ప్రకాశరావు పాల్గొన్నారు.



డిఆర్‌ఒకు వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

ఉద్యోగుల మనోభావాలను ప్రభుత్వం దెబ్బతీస్తోంది

ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆగ్రహం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల మనోభావాలు దెబ్బ తీసేలా వ్యవహరిస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు పి.రాము అన్నారు. రాష్ట్ర శాఖ సూచనల మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలపై గత నెల 22వ తేదీ నుంచి అన్ని జిల్లాల్లో అన్ని తాలూకా యూనిట్లలో రిలే నిరాహార దీక్షలు జరిగాయి. గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు అందించాలన్న పిలుపులో భాగంగా గురువారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాము మాట్లాడుతూ అధికారంలోకి రాగానే సిపిఎస్‌ను రద్దు చేస్తామని చెప్పిన జగన్ ఇప్పుడు మాట మార్చి పాత పెన్షన్ విధానం అమలు చేయకుండా గ్యారంటీ పెన్షన్ స్కీంను తెర పైకి తేవడం వల్ల ఉద్యోగుల మనోభావాలను దెబ్బ తీసే ప్రయత్నం చేస్తోందన్నారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పి తీర కాంట్రాక్టు వాళ్ళలో కొంతమందిని మాత్రమే రెగ్యులర్ చేస్తామని అనడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. దీనివల్ల ఒకటి, రెండు శాఖలు మినహా ఎక్కువమందికి లబ్ధి చేకురడం లేదన్నారు. జిల్లా కార్యదర్శి తోట వర ప్రసాద్, ఉపాధ్యక్షులు జి.శ్రీనివాసరావు, సురేష్ నాయక్, సాయి రామ్ నాయక్, మచిలీపట్టణం తాలూకా యూనిట్ ప్రెసిడెంట్ వి.పరమేశ్వరరావు, సలీం, రవి , రవీంద్ర, ఇదయతుల్ల శాంత, లోకేష్ , శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సిఎం గారూ..హామీలు నెరవేర్చండి : రాయపూడి

ప్రజాశక్తి-అవనిగడ్డ

ముఖ్యమంత్రి అవనిగడ్డ నియోజకవర్గానికి గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు కోరారు. అవనిగడ్డ నియోజకవర్గానికి సుమారు రూ.99 కోట్లు నిధులతో వివిధ పనులకు కేటాయిస్తున్నట్లుగా గతంలో ప్రకటించారని గుర్తుచేశారు. ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవటం, ప్రకటించిన మొదలు పెట్టలేకపోగా ఉత్తుత్తి మాటలతో ఓటు బ్యాంకు రాజకీయం కోసం హామీలు ఇస్తున్నట్లు ప్రజలు భావిస్తున్నారన్నారు. అవనిగడ్డ-కోడూరు రహదారి పాత ఎడ్లలంక వరకూ రూ. 8 కోట్లతో వంతెన నిర్మాణం, సముద్ర కరకట్టకు రూ.25 కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించినా ఆచరణలో జరగలేదన్నారు. కాల్వల ఆధునీకరణకు రూ.35 కోట్లు మంజూరు చేసినా గాలికి వదిలేశారన్నారు. ఎదురు మొండి బ్రిడ్జి ఏమైందో తెలియటం లేదన్నారు. అవుట్ ఫాల్స్ గేట్లు పనులు పూర్తికాకపోవటంతో ఏటేటా 4000 ఎకరాల భూములు సాగుకు నోచుకోవటం లేదన్నారు. బొబ్బర్లంక వద్ద రూ.2400 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం ఏమైందో తెలియటం లేదన్నారు.

తోట్లవల్లూరు తహాశీల్దార్‌గా కుసుమకుమారి

తోట్లవల్లూరు : తోట్లవల్లూరు మండల తహాశీల్దార్‌గా ఎం.కుసుమకుమారి గురువారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా తహాశీల్దార్ల బదిలీల్లో భాగంగా ఇప్పటివరకు విధులు నిర్వహించిన కట్టా వెంకట శివయ్య పెనమలూరు తహాశీల్దార్‌గా బదిలీపై వెళ్లడంతో మంగళగిరి నుంచి వచ్చిన కుసుమ కుమారి గురువారం బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆమె తెలిపారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

ఘంటసాల : ఈనెల 10వ తేదీ నుండి ప్రారంభమయ్యే జిల్లా పాదయాత్రను జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం నేతలు పిలుపునిచ్చారు. గురువారం ఘంటసాల పరిసర ప్రాంతాల్లో గోడపత్రికను అంటించే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం

ఘంటసాల : ఘంటసాల గ్రామానికి చెందిన బొమ్ము వెంకటేశ్వరరావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా వైఎస్సార్ బీమా పథకానికి అర్హులు కావటంతో కుటుంబానికి వైఎస్సార్ భీమా పథకం కింద మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు అతని భార్య వాణికి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ పి.అనిత కుమారి, వలంటీర్ జంజనం శ్రీనివాస కుమార్ గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కేకును కట్‌చేస్తున్న గ్రామస్తులు

సునీల్‌కుమార్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

రాష్ట్ర ఫైర్ సర్వీస్ డిజిపి పివి సునీల్ కుమార్ పుట్టినరోజు వేడుకలు గుడ్లవల్లేరు అంబేద్కర్ విగ్రహం వద్ద గాలంకి నాగేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. అతిథులు కేక్ కట్ చేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రవి, బుల్లా త్యాగరాజు, పులి రమేష్, మద్దాల వెంకటేశ్వరావు, గోట్రు నాగబాబు, యాకోబు, ప్రభాకరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

సొంతింటి కలను సాకారం చేసిన చంద్రబాబు : రావి

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ ప్రజల సొంతింటి కలను సాకారం చేసిన మాజీ సీఎం చంద్రబాబుకు ప్రజల తరఫున కృతజ్ఞతలను మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక శోభన హోటల్ వద్ద ఏర్పాటు చేసిన 8,912 టిడ్కో గృహాలు కట్టించిన టిడిపి అధినేత చంద్రబాబు బ్యానర్‌ను ఆయన అవిష్కరించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ చంద్రబాబు కృషి ఫలితమే గుడివాడలో 8,912 మంది పేదల సొంతింటి కల సాకారమైందన్నారు. ఎమ్మెల్యేగా కొడాలి నాని అప్పుడు ఏం చేశాడో అందరికీ తెలుసునన్నారు. నెల రోజులుగా వైసిపి బ్యాచ్ డబ్బాలు కొట్టుకుంటున్నా ప్రజలు వాస్తవాలు గమనిస్తున్నారన్నారు. డిస్టిక్ లెవెల్ కమిటీ ఆమోదంతో టిడిపి హయంలో ఎంపిక చేసిన లబ్ధిదారుల్లో, 1800 మందిని తొలగించే హక్కు వైసిపికు ఎవరిచ్చారని ప్రశ్నించారు.

చల్లపల్లి ఎంపిడిఒగా చినరాట్నాలు

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి మండల పరిషత్ అభివద్ధి అధికారిగా చినరాట్నాలు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతిపై చల్లపల్లి ఎంపీడీవోగా వచ్చారు. జెడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, వెలుగు ఏపీఎం సిహెచ్ బాపనయ్య, సీసీలు నరసమ్మ, కృష్ణకుమారి, నిర్మల ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఫెడరేషన్ కార్యనిర్వాహక కార్యదర్శిగా నాగేశ్వరరావు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ఎపి గ్రామ, వార్డు సచివాలయం ఎంప్లాయీస్ కృష్ణా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా తుంగల దుర్గా నాగేశ్వరరావు నియమితులయ్యారు. గురువారం మచిలీపట్నంలోని ఏ పీ ఎన్ జీ ఓ భవన్‌లో జరిగిన సమావేశంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. రత్నం పుట్టి తుంగల నాగేశ్వరరావుకి నియామక పత్రం అందజేశారు. తుంగల ప్రస్తుతం నగరంలోని 35 వ డివిజన్ సచివాలయంలో సంక్షేమ, అభివృద్ధి కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు జానీపాషా ఆదేశాలకు అనుగుణంగా ఫెడరేషన్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కలపాల దినేష్ తేజ, కోశాధికారి యడ్ల నాగరాజు, నాయకులు టి.నాగశ్రీనూ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పోటీ ప్రపంచంలో పెరిగిన ఇంగ్లీషు ప్రాధాన్యత

కెబిఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణరావు

ప్రజాశక్తి-విజయవాడ: మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో గత నెల రోజులుగా నిర్వహించిన స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణా తరగతుల ముగింపు సభ గురువారం ఎంబివికెలో జరిగింది. సభలో కెబిఎన్ కాలేజి ప్రిన్సిపాల్ వి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు కాంపిటీటివ్ పరీక్షలు రాయాలన్నా, సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం సాధించాలన్నా, ఉపాధ్యాయ వృత్తిలో న్యాయం చేయాలన్నా, ఇతర రాష్ట్రాలకి వెళ్లి రాణించాలన్నా, ఇప్పటికే ఉద్యోగాలు చేస్తున్నవారు వారి రంగంలో ఉన్నత స్థానాలకు చేరాలన్నా స్పోకెన్ ఇంగ్లీషు, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై పట్టు సాధించడం అవసరమన్నారు. ఈ శిక్షణతో ఆగకుండా డిక్షనరీ దగ్గర పెట్టుకుని ప్రతిరోజూ 5 కొత్త పదాలు నేర్చుకుంటే 1, 2 సంవత్సరాలలో ఇంగ్లీషులో ఇంకొకరికి శిక్షణ యిచ్చే స్థాయికి చేరతారన్నారు. అలాగే పిల్లలకు ఇంగ్లీషు కథలు చెప్పడం ద్వారా ప్రావీణ్యం పొందవచ్చన్నారు. బిఎస్ఎన్ఎల్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణా తరగతుల మాస్టర్ ట్రైనర్ పాగోలు రాజు మాట్లాడుతూ తనకున్న ఇంగ్లీషు సామర్థ్యాన్ని పదిమందికి అందించాలనే ఉద్దేశంతో ఎంబివికె ఏర్పాటు చేసిన శిక్షణలో పాల్గొన్నట్లు చెప్పారు. ఎంబి విజ్ఞాన కేంద్రం కార్యదర్శి పి.మురళీకృష్ణ మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం అనేక సేవా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. దేశ సంపదలో అందరికీ వాటా దక్కాలని, దేశం సుభిక్షంగా అభివృద్ధి కావాలని, ప్రజలందరికీ సమాన హక్కులుండాలని ప్రజలను చైతన్యపరుస్తూ ఎం బి విజ్ఞాన కేంద్రం నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో అరందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయోలా కాలేజి రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ ఎస్‌పి రామరాజు, ఎంబివికె బాధ్యులు యువి రామరాజు, స్వరూపరాణి, టి క్రాంతి, స్పోకెన్ ఇంగ్లీషు విద్యార్థులు డిజి రావు, దుర్గారావు, జి సీతామహాలక్ష్మీ, అనురాధ, హఫీజ్, శోభన్ తదితరులు పాల్గొన్నారు. నెల రోజుల శిక్షణలో రెగ్యులర్‌గా హాజరైన వారికి, పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన మొదటి ఐదుగురికి డిక్షనరీలు, మెమెంటోలు అందజేశారు.



కెడిసిసిలో రూ.కోటి వరకు రుణాలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: కెడిసిసి బ్యాంక్ అప్కాబ్‌తో ఎంఓయు ద్వారా ఇకపై కోటి రూపాయల వరకు రుణాలు ఇవ్వనున్నట్లు బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వర రావు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రాంతీయ కార్యాలయంలో కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ పాలక వర్గ సమావేశం గురువారం జరిగింది. ఇప్పటివరకు కెడిసిసి బ్యాంకులో 40 లక్షల వరకు మాత్రమే రుణం ఇచ్చే అవకాశం ఉందన్నారు. అప్కాబ్‌తో ఎంఓయు ద్వారా కోటి రూపాయల వరకు రుణం ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకున్నామన్నారు. బ్యాంక్ 2022-23 మహాసభ మచిలీపట్నంలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ ఆర్థిక సమత్సర లాభాల నుండి 6 శాతం అంటే రూ.21 కోట్లు డివిడెంట్‌ను సహకార సంఘాలకు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించామని అన్నారు. అతి తక్కువ ప్రీమియంతో రూ.2 లక్షల వరకు జనతా ఇన్సూరెన్స్ ద్వారా జిల్లాలోని 16 లక్షల మంది రైతులకు ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టటం జరిగిందని తెలిపారు. బ్యాంక్ యొక్క 17 స్టాఫ్ అసిస్టెంట్స్ బ్యాక్లోగ్ పోస్టులు పారదర్శకంగా ఐబీపీఎస్ మెరిట్ వెయిటింగ్ లిస్ట్ నుండి భర్తీ చేయడం జరిగిందన్నారు. ఉద్యోగం వచ్చిన వారికి అప్పాయిమెంట్ ఆర్డర్స్ అందచేసి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్స్ కొమ్మినేని రవిశంకర్, గుమ్మడపు రవీంద్రరాణా, గడిదేసి పేదవెంకయ్య, పడమట సుజాత, భూక్యా రాణి, బ్యాంక్ సీఈవో శ్యామ్‌మనోహర్, జిఎం చంద్ర శేఖర్, డిజిఎం ప్రభాకర్, వరాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

నర్సుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ నర్సెస్ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకష్ణకు వినతి పత్రం అందించినట్లు ప్రభుత్వ నర్సెస్ అసోసియేషన్ అధ్యక్షులు మంజుల దేవి తెలిపారు. ఇటీవల విడుదల చేసిన జిఒ పట్ల హర్షం ప్రకటించారు. అలాగే నర్సెస్ సమస్యలు కూడా పరిష్కరించాలని తెలిపారు. దీనిపై సజ్జాల రామక్రిష్ణ మాట్లాడుతూ ముఖ్య మంత్రి దష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ శాలిని,విజయ, మౌనిక, రోషిని,సౌమ్య, రేఖ, ఆశా జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్‌ను కఠినంగా శిక్షించాలి : పోతిన

ప్రజాశక్తి-వన్‌టౌన్: గిరిజన తండాలకి చెందిన బాలికలపై అత్యాచారం చేస్తూ లైంగిక వేధింపులకు పాల్పడుతున్న నవోదయ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రారెడ్డిని కఠినంగా శిక్షించాలని జనసేన నగర అధ్యక్షులు పోతిన మహేష్ డిమాండ్ చేశారు. గురువారం నర్సింగ్ కళాశాలను ఆయన పరిశీలించి నర్సింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీలను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ గిరిజన బాలికలపై అత్యాచారం చేస్తూ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నా మహిళా కమిషన్ చైర్మన్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. వంద మంది బాలికలు చదువుతున్న కళాశాలలో సీసీ టీవీలు ఏర్పాటు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన విజయవాడ నగర్ ఉపాధ్యక్షులు కామల్ల సోమనాథం, నగర సహాయ కార్యదర్శి పాల రజిని, కొరగంజి వెంకటరమణ, సోడిశెట్టి రాధాకష్ణ, కుప్పాల శ్రీనివాస్, పైలా ప్రకాష్ పాల్గొన్నారు.

పథకాలపై సమగ్ర అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-విజయవాడ: ప్రభుత్వ పథకాలపై సమగ్రమైన అవగాహన ఉండి, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత సచివాలయాల ఉద్యోగులపై ఉందని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, విజయవాడ సబ్ కలెక్టర్ అదితిసింగ్ అన్నారు. నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని గుణదల 1వ డివిజన్ 1వ సచివాలయంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు గురువారం జరిగింది. ఈ సంధర్భంగా కమిషనర్ , సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందిస్తున్న వారందరికీ ప్రభుత్వ పథకాలపై సమగ్ర అవగాహన కల్గి వుండాలన్నారు. ఇటువంటి అవగాహనా కార్యక్రమాన్ని వార్డు సచివాలయము సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడ చెబుతున్న విషయాలను శ్రద్ధగా వింటూ, నోట్ చేసుకోవాలని, సందేహాలు ఏమైన వుంటె నివృత్తి చేసుకోవాలని వారు కోరారు. సచివాలయాలలోని ఇన్స్పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను ప్రాపర్ గా నిర్వహించాలని ఆదేశించారు. పెండింగులో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని అన్నారు. సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు కమిషనర్ సూచించారు. ఎస్.డి.జి సర్వే, భూహక్కు సర్వే, ఎ.పి సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని తెలిపారు. అదేవిధంగా స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు - నేడు పనుల పురోగతి, ఆస్థి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు అందుకోవాలని సూచించారు. జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణం పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమములో జోనల్ కమిషనర్ సృజన పాల్గొన్నారు.

రైలు ప్రమాద మృతులకు నివాళి

ప్రజాశక్తి-వన్‌టౌన్

ఒరిస్సా రైలు ప్రమాద దుర్ఘటనలో మరణించిన వారికి ఆంధ్రప్రదేశ్ దళిత జాగతి సేన (ఏపిడిజెఎస్) ఆధ్వర్యంలో గురువారం విజయవాడ 55వ డివిజన్ సిఎస్ఐ చర్చి సెంటర్ వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపిడిజెఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాసాని గణేష్‌బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వైఖరి కారణంగానే ఒడిస్సా రైలు ప్రమాదం జరిగిందని ఈ ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ రైల్వే మంత్రి రాజీనామా చేయాలని, రైల్వే శాఖ ప్రైవేటీకరణ ఫలితమే ఇలాంటి ప్రమాదాలని, రైల్వే శాఖ ప్రభుత్వం ఆధీనంలో ఉన్నప్పుడు ఇంతటి ఘోర ప్రమాదాలు జరిగేవి కావన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడిజేఎస్ ఎన్టీఆర్ జిల్లా, గుంటూరు జిల్లా అధ్యక్షులు కంకిపాటి అనిల్ కుమార్, కూర జాన్‌బాబు, నాయకులు అనకాపల్లి కనకరాజు, వి.ఎల్ నారాయణ, పేటేటి ప్రిన్స్, మంగళగిరి శేషుబాబు, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన సుమిత్రాదేవి

ప్రజాశక్తి-విజయవాడ: సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఉమ్మడి కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల కో-ఆర్డినేటర్‌గా పదోన్నతిపై నియమితులైన బి. సుమిత్రాదేవి గురువారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. చిత్తూరు జిల్లాలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పుత్తూరు గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేస్తూ పదోన్నతిపై ఉమ్మడి జిల్లాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు.

సేవా కార్యక్రమాల్లో డోలాస్ ట్రస్టు

మణిఆనంద్

ప్రజాశక్తి-నందిగామ: విద్యా సామాజిక సేవా రంగాల్లో డోలాస్ ట్రస్టు దూసుకుపోతుందని డోలాస్ ట్రస్టు చైర్మన్ పగిడిపల్లి దేవసహాయం, డైరెక్టరు పి.మణిఆనంద్ పేర్కొన్నారు. డోలాస్ ట్రస్టు సేవా కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు ఎంతో అండగా ఉంటుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్య, ఆరోగ్య సేవలు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. ఇమ్యూనిటీ పెంచే మందులు, ఆక్సిజన్ సిలిండర్లు, నిత్యావసర పంపిణీ, సామాజిక సేవా కార్యక్రమాల్లో డోలాస్ ఫ్యామిలీ ట్రస్టు ముందుదదని అన్నారు. బడగు, బలహీనవర్గాలకు ట్రస్టు ద్వారా పేదల పిల్లలకు ఉచితంగా విద్య అందిస్తున్నామని చెప్పారు. శుద్ధి చేసిన మంచినీటిని అందించటం, కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా సేవా కార్యక్రమాలను నిర్వహించటం జరిగిందని వివరించారు. ప్రార్థించే చేతులు కన్న సాయం చేసే చేతులు మిన్న సూక్తిని పాటిస్తూ డోలాస్ ఫ్యామిలీ ట్రస్టు పేదలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ట్రస్టు ద్వారా సమాజానికి ఉపయోగపడే పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. డోలాస్ ట్రస్టు ఆధ్వర్యంలో నందిగామలో డోలాస్ ఇంగ్లీషు మీడియం, గోల్డెన్ బడ్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్స్ ద్వారా ఎంతో మంది విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.

ట్రస్టు యాజమాన్యం

డోలాస్ ట్రస్టు విద్యాసంస్థల విద్యార్థులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక,
పదవీ విరమణ, జయంతి, వర్ధంతి,
శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు
అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.